FOR ADS.....
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :140 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ శనివారం- 10 - జనవరి - 2026

## అమెరికాతో పరస్పర ప్రయోజనకర ట్రేడ్ డీల్‌కు రెడీ




- గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయి
- కొన్నిసార్లు ఒప్పందం ఖరారు దశ దాకా చేరామన్న విదేశాంగ శాఖ

ఢిల్లీ : పరస్పర ప్రయోజనకరంగా ఉండే వాణిజ్య ఒప్పందాన్ని అమెరికాతో కుదుర్చుకునేందుకు మిగతా..2లో

### భారత విదేశాంగ విధానం ఊగిసలాడుతోంది'

## చైనా కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల యోచనపై ఖర్గే ఫైర్

- గల్వాన్‌లో అమరులైన సైనికులను మోదీ అవమానించారు
- చైనాకు భారత ప్రధాని క్లీన్‌చిట్ ఇచ్చారు
- ఇప్పుడు చైనా కంపెనీలకూ రెడ్ కార్పెట్ పరుస్తున్నారు
- ధ్వజమెత్తిన కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే



ఢిల్లీ : మోదీ సర్కారు విదేశాంగ విధానం ఊగిసలాడుతోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. విదేశాంగ విధానంలో స్థిరత్వం లేకపోవడం వల్ల దేశ ప్రజలు మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు. భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం చైనా కంపెనీలు బిడ్స్ దాఖలు చేయకుండా ఐదేళ్ల క్రితం అమల్లోకి తెచ్చిన పరిమితులను తొలగించాలనే కేంద్రం యోచనను ఖర్గే తప్పుపట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు.

### మోదీ చెప్పిన దానికి భిన్నంగా పరిస్థితి

'దేశాన్ని తలవంచనివ్వను' అని ప్రధాని మోదీ చెప్పగా, ప్రస్తుత పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తోందని ఖర్గే ఫైర్ అయ్యారు. రెండు తాజా ఉదాహరణలను చూస్తే, చైనా కంపెనీలకు భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కేటాయింపుపై ఐదేళ్లుగా ఉన్న బ్యాన్‌ను ఎత్తేసే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చైనాకు క్లీన్ చిట్ ఇవ్వడం ద్వారా గల్వాన్‌లో భారత్ కోసం ప్రాణాలిచ్చిన వీర సైనికులను అవమానించేలా మోదీ వ్యవహరించారని విమర్శించారు.

### బంగాల్‌లో " రైడ్స్ రగడ

## మమతపై సీబీఐ దర్యాప్తు కోరిన ఈడీ

- పత్రాలు దుర్వినియోగంపై హైకోర్టుకు టీఎంఎసీ
- ఐ-ప్యాక్ రైడ్స్‌పై హైకోర్టును ఆశ్రయించిన టీఎంసీ
- ఈడీ స్వాధీనం చేసుకున్న పత్రాల 'దుర్వినియోగం' కాకుండా చూడాలని పిటిషన్



ఢిల్లీ : బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సీనియర్ పోలీసు అధికారులు, ఇతరులపై సీబీఐ విచారణ కోరుతూ ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్? (ఈడీ) కోల్?కతా హైకోర్టును ఆశ్రయించింది. పొలిటికల్ కన్సల్టెన్సీ సంస్థ ఐ-ప్యాక్?పై, దాని డైరెక్టర్?పై తాము చేసిన రైడ్?లను వీరు ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నారని ఈడీ ఆరోపించింది. ఈడీ తన రిట్? పిటిషన్?లో, 'ఐ-ప్యాక్? ప్రాంగణం నుంచి తాము స్వాధీనం చేసుకున్న డిజిటల్? పరికరాలు, ఎలక్ట్రానిక్? రికార్డులు, స్టోరేజ్? మీడియా, ఇతర పత్రాలను పోలీసులు చట్టవిరుద్ధంగా, బలవంతంగా తీసుకెళ్లారు' అని ఆరోపించింది. 'వాటిని తక్షణమే స్వాధీనం చేసుకుని, సీల్? చేసి, ఫోరెన్సిక్ భద్రత కల్పించి, తిరిగి ఈడీ కస్టడీకి అప్పగించాలని' కోరింది.

### ఇంతకీ ఏం జరిగింది?

బొగ్గు కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భాగంగా గురువారం ఈడీ సాల్ట్ లేక్‌లోని ఐ-ప్యాక్ కార్యాలయం, దాని డైరెక్టర్?

### రైతన్నలకు గుడ్ న్యూస్..

## కొత్త పథకాలు ప్రారంభం



- గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.
- దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# వివాదాలు వద్దు..

# పరస్పర సహకారం అవసరం

- నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- తెలుగు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోకపోతే సమస్యలు పరిష్కారం కావని చెప్పుకొచ్చారు.



హైదరాబాద్, జనవరి 9: కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఈ-సిటీలో సుజెన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా యూనిట్ ప్రారంభోత్సవంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రానికి పంచాయితీ కావాలా, నీళ్లు కావాలా అని అడిగితే తాను నీళ్లే కావాలని కోరుకుంటానని స్పష్టం చేశారు. వివాదం కావాలా?, పరిష్కారం కావాలా? అని అడిగితే పరిష్కారమే కావాలని కోరుకుంటానని ఆయన అన్నారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. మిగతా..2లో

### ఉర్దూ యూనివర్సిటీ భూముల అంశం...

## ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం

- ఉర్దూ వర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వం నోటీసులు
- నందినగర్‌లో విద్యార్థులతో సమావేశమైన కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోందని వ్యాఖ్య



ఢిల్లీ : కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నందినగర్‌లో విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ,

## హిమాచల్ ప్రదేశ్ లో ఘోర బస్సు ప్రమాదం... 12 మంది మృతి



- హిమాచల్ ప్రదేశ్‌లో 200 మీటర్ల లోతైన లోయలో పడిన ప్రైవేట్ బస్సు
- ప్రమాదంలో 12 మంది మృతి, 33 మందికి గాయాలు
- పొగమంచు కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా
- ఘటనపై విచారణకు ఆదేశించిన హిమాచల్ ప్రభుత్వం

ఢిల్లీ : హిమాచల్ ప్రదేశ్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిర్మౌర్ జిల్లాలో ప్రయాణికులతో వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు అదుపుతప్పి సుమారు 200 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. సిమ్లా నుంచి కుప్వీకి వెళుతున్న ఈ బస్సులో మొత్తం 45 మంది ప్రయాణికులు ఉన్నారు. మిగతా..2లో

## మోదీ ఫోన్ చేయలేదన్న అమెరికా వ్యాఖ్యలపై స్పందించిన భారత్



- మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారన్న భారత్
- పరస్పర ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం
- ఇరుపక్షలు సంప్రదింపులుజరిపాయని వెల్లడి
- పలుమార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చామన్న భారత్

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడం వల్లే భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరలేదన్న అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. లుట్నిక్ వ్యాఖ్యలను భారత్ తప్పుబట్టింది. ఇరుదేశాలకు సంబంధించి వివిధ అంశాల్లో గత సంవత్సరం ప్రధాని మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. మిగతా..2లో

### అమరావతిపై జగన్ చేసిన వ్యాఖ్యలపై

## మంత్రి సత్యకుమార్ సెటైర్లు



- నదీ గర్భంలో రాజధాని కడుతున్నారన్న జగన్
- జగన్ కు ఎంత అవగాహన ఉందో అర్థమవుతోందన్న సత్యకుమార్
- అడ్డదిడ్డంగా వితండవాదం చేస్తున్నారంటూ విమర్శ

## భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు

# తీసుకుంటాం

- తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ
- ప్రజావేదికలో సభలో మాట్లాడుతూ పత్రాలపై జగన్ ఫోటో ఎందుకు వేశారో అర్థం కాలేదని వెల్లడి




వివరాలు 2లో..

అమరావతి : కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదికలో సభలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫోటో ఎందుకు వేశారో అర్థం కాలేదని అన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని 'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు. రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని సీఎం తెలిపారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నామని సీఎం వెల్లడించారు. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పానని ఆ విధంగా ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పని చేయాలని ఆదేశించారు.

### సంక్రాంతి అంటే కోడిపందేలే కాదు..

## తెలంగాణకు ఆంధ్రా ప్రేమను పంచండి



2లో..

- పిఠాపురంలో 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల'ను ప్రారంభించిన పవన్
- తెలంగాణ సోదరులకు గోదావరి జిల్లాల ఆతిథ్యం రుచి చూపాలని పిలుపు
- చిన్న విషయాలను వైరల్ చేస్తున్నారని, వ్యవస్థను బలోపేతం చేయడానికే వచ్చానని స్పష్టీకరణ

మొదటి పేజి తరువాయి

## సంక్రాంతి అంటే కోడిపందేలే కాదు..
# తెలంగాణకు ఆంధ్రా ప్రేమను పంచండి

అమరావతి : తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రేమను, ఆతిథ్యన్ని తీసుకెళ్లాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల'ను ఆయన ఇవాళఅబశ్రీశ్రీ మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆంధ్రా పిండి వంటల స్టాళ్లను వారు పరిశీలించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... "సంక్రాంతికి తెలంగాణ సోదరసోదరీమణులను ఆహ్వానించి, వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యం రుచి చూపించాలి. పీఠికాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామాగా నిలవాలి" అని ఆకాంక్షంచారు. సంక్రాంతి అంటే కేవలం కోడిపందేలు, జూదాలు కాదని, సంస్కృతీ సంప్రదాయాల కలయిక అని అన్నారు. సరదాలను కాదనడం లేదని, కానీ పండుగ ఆ ఒక్కదానికే పరిమితం కాకూడదని సూచించారు. పిఠాపురం అభివృద్ధిపై మాట్లాడుతూ... "ఏదైనా కూలగొట్టడం తేలిక, కానీ నిర్మించడం చాలా కష్టం. ఒక కూటమిని నిర్మించి, అందరినీ ఏకతాటిపై నడపడం అంత సులభం కాదు. నేను వ్యవస్థను బలోపేతం చేయడానికే వచ్చాను" అని అన్నారు. పిఠాపురంలో చిన్న సంఘటన జరిగినా దాన్ని పెద్దది చేసి వైరల్ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పిఠాపురంలో కాకి ఈక పడినా ఏదో జరిగిపోయిందని ప్రచారం చేస్తున్నారు. పిల్లలు కొట్టుకున్నా కులాలను అంటగడుతున్నారు. కానీ, పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు" అని విమర్శించారు. భగవంతుని సంకల్పంతోనే తాను శక్తిపీఠమైన పిఠాపురంలో పోటీ చేశానని, అధికారంతో సంబంధం లేకుండా తన చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేస్తానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తనను బలోపేతం చేస్తే మరింతగా పనిచేసే శక్తి వస్తుందని ఆయన తెలిపారు.

## అమరావతిపై జగన్ చేసిన వ్యాఖ్యలపై
# మంత్రి సత్యకుమార్ సెటైర్లు

అమరావతి : ఏపీ రాజధాని అమరాతిని నదీ గర్భంలో కడుతున్నారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. జగన్ వ్యాఖ్యలపై కూటమి నేతలు విరుచుకుపడుతున్నారు. రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ... జగన్ ఏం మాట్లాడారో చూస్తే, ఆయనకు ఎంత అవగాహన ఉందో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. కనీస అవగాహన కూడా లేని వ్యక్తిని గతంలో మనం సీఎంగా చేసుకున్నామా అనే సందేహం కలిగేలా ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. అడ్డదిడ్డంగా వితండవాదం చేస్తూ... తన అవగాహన రాహిత్యాన్ని ఆయనే బయటపెట్టుకుంటున్నారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నాశనం అవుతున్నా అప్పట్లో చూస్తూ కూర్చున్నారని విమర్శించారు. వరద ప్రాంతాలను హైవే మీద నుంచి, రైలు ప్రమాదాన్ని హెలికాప్టర్‌లో నుంచి చూసి వెళ్లిన వ్యక్తి ఇప్పుడు అభివృద్ధి, రాజధాని గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. రాజకీయ లబ్ధి కోసమే జగన్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాజధాని అంశంలో కూడా డొంక తిరుగుడు మాటలు మాట్లాడారని దుయ్యబట్టారు. అమరావతి నదీ గర్భంలో ఉందని జగన్ చెప్పడం పూర్తిగా అవగాహనలేమికి నిదర్శనమని సత్యకుమార్ యాదవ్ అన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్న రాజధానులే ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందాయనే కనీస అవగాహన కూడా ఆయనకు లేదని విమర్శించారు. వైసీపీ నుంచి నాయకులు వెళ్లిపోకుండా చూసుకునేందుకే ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

## అమెరికాతో పరస్పర ప్రయోజనకర ట్రేడ్ డీల్‌కు రెడీ

భారత్ సిద్ధమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. దీనిపై గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయని, కొన్నిసార్లు ఒప్పందం ఖరారు దశ దాకా చేరామని ఆయన తెలిపారు. ఈ చర్చలకు తప్పుడు వ్యాఖ్యానాన్ని జోడిస్తూ దుష్ప్రచారం జరిగిందన్నారు. శుక్రవారం రోజు న్యూఢిల్లీలో భారత విదేశాంగ శాఖ వారాంతపు మీడియా సమావేశంలో ఈ వివరాలను రణధీర్ జైస్వాల్ చెప్పారు. సమతూకంగా, పరస్పర ప్రయోజనకరంగా ఉండే వాణిజ్య ఒప్పందం కోసం గత ఏడాది కాలంగా వివిధ విడతల్లో అమెరికా, భారత్ సంప్రదింపులు జరుపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీర్ఘకాలిక అనుబంధాన్ని కలిగిన భారత్, అమెరికా ఆర్థిక వ్యవస్థల మధ్య వీలైనంత త్వరగా ట్రేడ్ డీల్ జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 2025లో వివిధ సందర్భాల్లో 8 సార్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని మోదీ ఫోన్ కాల్ సంభాషణల్లోనూ వాణిజ్య ఒప్పందంలోని పలు అంశాలు చర్చకు వచ్చాయని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ద్వైపాక్షిక భాగస్వామ్యం బలోపేతంపైనా వారు చర్చించారన్నారు.

## వివాదాలు వద్దు.. పరస్పర సహకారం అవసరం

ఏపీ సీఎంకు విజ్ఞప్తి..

ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు.

చర్చలు కొనసాగుతాయి..

తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోకపోతే సమస్యలు పరిష్కారం కావని చెప్పుకొచ్చారు. ఇందుకోసం పక్క రాష్ట్రంతో చర్చలు కొనసాగుతాయని తెలిపారు. ఏపీ అయినా, కర్ణాటక అయినా, తమిళనాడు అయినా, మహారాష్ట్ర అయినా.. పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోవడం లేదని, పరస్పర సహకారమే కోరుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ యూనివర్సిటీ భూముల అంశం...
# ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం

కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌లా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం భూములు లాక్కోవడం ఇదే మొదటిసారి కాదని ఆయన అన్నారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి కూడా 100 ఎకరాలు తీసుకున్నారని, ఈ విషయానికి సంబంధించి విద్యార్థులు పోరాడినప్పటికీ ఆందోళనను అణిచివేశారని అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోనూ ఇదే విధమైన భూదందా చేశారని మండిపడ్డారు. అక్కడ 400 ఎకరాలు తీసుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా తీసుకుని ఆదేశాలు ఇచ్చేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు.

## హిమాచల్ ప్రదేశ్ లో
# ఘోర బస్సు ప్రమాదం... 12 మంది మృతి

వీరంతా 'పోష్ణ పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు తిరిగి వెళుతున్నారు. హరిపుర్‌ధార్ మార్కెట్‌కు సమీపంలో మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో బస్సు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. దట్టమైన పొగమంచు కారణంగా బస్సు రోడ్డుపై నుంచి జారిపోయి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాద తీవ్రతకు బస్సు నుజ్జునుజ్జయింది. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానికులు, పోలీసులు, ఆరోగ్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని నాహన్, రాజ్‌గఢ్ ఆసుపత్రులకు తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం సిమ్లాలోని ఐజీఎంసీ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రమాదంపై మెజిస్టీరియల్ విచారణకు కూడా ప్రభుత్వం ఆదేశించింది.

## మోదీ ఫోన్ చేయలేదన్న
# అమెరికా వ్యాఖ్యలపై స్పందించిన భారత్



రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపై తమకు అవగాహన ఉందని, ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. అమెరికా వాణిజ్య శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను చూశామని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు గత సంవత్సరం ఫిబ్రవరి 13 నాటికే ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. నాటి నుంచి పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు పలుమార్లు సంప్రదింపులు జరిపాయని తెలిపారు. వీటికి సంబంధించి అమెరికా మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టత కనిపించలేదని అన్నారు. పలుమార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చామని, ఇప్పటికీ దీనిపై ముందుకు వెళ్లడానికి ఆసక్తిగా ఉన్నామని అన్నారు.

# భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటాం

మొదటి పేజి తరువాయి




వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తామని తెలిపారు. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలని సూచించారు. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయని అన్నింటినీ పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు అలానే 22-ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయని, ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నానని, ముందుగా కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దని కోరారు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితకాలం వృథ అవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. "గత పాలకులు గంజాయిని వాణిజ్య పంటగా మార్చారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికదే చివరిరోజు అదే చేసి చూపిస్తున్నాం. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ చనిపోయేందుకు కారణమయ్యారు. డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం ఇచ్చాం ఇంక రూ.కోటి సాయం చేశాం. గాడి తప్పిన పరిపాలనను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. 5 ఏళ్లకు ఒకసారి ప్రభుత్వం మారితే దానివల్ల నష్టం ఎక్కువ వస్తుంది. గతపాలకులు చేసిన విధ్వంసాన్ని సరిచేసేందుకే సమయం సరిపోతుంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధ్వంసాన్ని సరిచేసేందుకు మూడేళ్లు పడుతుంది. ఇంకా వారి ప్రభుత్వం వల్ల పోలవరం, అమరావతి ఆలస్యమయ్యాయి."- చంద్రబాబు, సీఎం నదుల పక్కనే పెద్దపెద్ద నగరాలు: నరకాసురిడి పాలన మళ్లీ రాకూడదని మనం కోరుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరి పుష్కరాలు వచ్చే 3 సార్లూ నేనే సీఎంగా ఉండటం నా అదృష్టమని చెప్పారు. సముద్రంలోకి వెళ్లే నీటిలో 300 టీఎంసీలు వాడుకుంటే కరవే ఉండదని అలానే పోలవరం పూర్తయితే నీటి సమస్యే ఉండదని తెలిపారు. పోలవరం నుంచి విశాఖకు అక్కడి నుంచి వంశధారకు తీసుకెళ్తామని రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడబోమని వెల్లడించారు. గొడవలు పెట్టుకుంటే వచ్చే ప్రయోజనాలు ఏమీ ఉండవని సూచించారు. పెద్దపెద్ద నగరాలన్నీ నదుల పక్కనే ఉన్నాయి. దీనిపై వైఎస్సార్సీపీ నేతలు ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు. ఆఖరికి వైద్యకళాశాలలపైనా రాజకీయాలు చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారత విదేశాంగ విధానం ఊగిసలాడుతోంది'
# చైనా కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల యోచనపై ఖర్గే ఫైర్

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు చైనా కంపెనీలను భారత్‌లోకి ఆహ్వానించేందుకు మోదీ రెడ్ కార్పెట్ వేస్తున్నారన్నారు. ఈ విధమైన చర్యల ద్వారా చైనాపై తన ఆగ్రహం వట్టిదేనని ప్రధాని నిరూపించుకున్నారని ఖర్గే తెలిపారు.

ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ మౌనం సరికాదు!


"రష్యా నుంచి భారత్ చమురును కొంటున్న అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదు. సరెండర్ అయ్యారు అనేందుకు అదొక సంకేతం లాంటిది. ట్రంప్ కళ్లలోకి కళ్లు పెట్టి మోదీ చూడలేకపోతున్నారు. అమెరికా అధ్యక్షుడిని 'సర్' అని భారత ప్రధాని సంబోధించడం కూడా సరెండర్ కావడం లాంటిదే. మా దృష్టిలో విదేశాంగ విధానం అంటే అన్నింటి కంటే దేశ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం. భారతదేశ అలీన విధానం, వ్యూహాత్మక స్వతంత్ర విదేశాంగ విధానాలకు నష్టాన్ని కలిగించేలా మోదీ సర్కారు వ్యవహరిస్తోంది. గడియారంలోని పెండ్యులమ్‌లా ఓసారి ఇటువైపునకు, మరోసారి అటువైపునకు భారత విదేశాంగ విధానం ఊగిసలాడుతోంది" అని ఖర్గే పేర్కొన్నారు.

### గల్వాన్ నుంచి టియాన్‌జిన్ దాకా

2020 జూన్ 15న గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఆ ఘటనలో పలువురు భారత సైనికులు అమరులయ్యారు. దీంతో భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం బిడ్లు దాఖలు చేయకుండా చైనా కంపెనీలపై బ్యాన్‌ను అమల్లోకి తెచ్చారు. అమెరికాలో 2025 సంవత్సరం ఆరంభంలో ట్రంప్ సర్కారు ఏర్పడింది. అది వరుసపెట్టి భారత్‌పై దిగుమతి సుంకాలను బాదింది. దీంతో అమెరికాకు భారతదేశ దిగుమతులు బాగా పడిపోయాయి. ఈ నేపథ్యంలో 2024 అక్టోబరు 23న రష్యాలోని కజన్ నగరం వేదికగా భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ భేటీ అయ్యారు. సరిహద్దు వివాదానికి తెరదించాలని, సైనిక ఉద్రిక్తతలను తగ్గించాలని ఇరువురు నిర్ణయించారు. గత సంవత్సరం(2025 ఆగస్టు 31 - సెప్టెంబరు 1) చైనాలోని టియాన్‌జిన్ వేదికగా షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సదస్సుకు కూడా ప్రధాని మోదీ హాజరయ్యారు.

### భారత్ వైఖరిలో మార్పునకు దారితీసిన పరిణామాలు

గత ఐదేళ్లలో ఈ విధంగా చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం భారత విదేశాంగ విధానంపై పడిందని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు అంటున్నారు. ఒకప్పుడు అమెరికాకు అత్యంత



సన్నిహితంగా భారత్ మెలిగేది. కానీ ట్రంప్ సర్కారు వైఖరి కారణంగా సీన్ మారిపోయింది. ఆనాడు అమెరికాకు చేరువయ్యే ప్రయత్నంలో చైనా విషయంలో భారత్ కఠిన వైఖరిని తీసుకుంది. ఇప్పుడు భారత్ స్నేహానికి విలువ ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా ట్రంప్ సర్కారు వ్యవహరిస్తుండటంతో మోదీ సర్కారు సైతం తన వైఖరిని మార్చుకుంది. చైనాతో వైరం కంటే స్నేహమే ప్రయోజనకరమనే భావనకు వచ్చింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం పోటీపడే అవకాశాన్ని మళ్లీ చైనా కంపెనీలకు కల్పించాలనే అంశాన్ని మోదీ సర్కారు పరిశీలిస్తోంది.

# బంగాల్‌లో " రైడ్స్ రగడ- మమతపై సీబీఐ దర్యాప్తు కోరిన ఈడీ

మొదటి పేజి తరువాయి

అయిన ప్రతీక్ గాంధీ నివాసంలో సోదాలు నిర్వహించింది. అంతేకాదు బంగాల్‌లోని ఇతర ప్రాంతాల్లో, దిల్లీలోని ఐ-ప్యాక్? కార్యాలయాలపైనా రైడ్స్ నిర్వహించింది. అయితే 'దాడులు జరుగుతున్న సమయంలోనే, కోల్‌కతాలోని లౌడన్ రోడ్డులో ఉన్న జైన్ నివాసంలోకి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రవేశించారని ఈడీ పేర్కొంది. ఆమె కీలక సాక్ష్యధారాలను తనతో పాటు తీసుకెళ్లారని ఆరోపించింది. ఐ-ప్యాక్ కార్యాలయంలో కూడా ఇదే విధంగా చేశారని పత్రికా ముఖంగా ఆరోపణలు గుప్పించింది. బంగాల్?లో జరిగిన బొగ్గు అక్రమ రవాణా ద్వారా వచ్చిన సుమారు రూ.20 కోట్ల హవాలా నిధులు (మనీలాండరింగ్?) ఐ-ప్యాక్‌కు చేరాయని ఈడీ తన పిటిషన్‌లో పేర్కొంది. వాస్తవానికి ఈ సంస్థ 2021 నుంచి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కి, రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయ సలహాదారుగా పనిచేస్తుండడం గమనార్హం. "దర్యాప్తులో లభించిన పక్కా ఆధారాల ప్రకారం, కనీసం రూ.20 కోట్లు అక్రమ నగదు చలామణి ద్వారా ఐ-ప్యాక్?కు బదిలీ అయ్యాయి. అందుకే దీనిపై దర్యాప్తు ప్రారంభించాం. నిధుల మూలాలను గుర్తించేందుకు ఐ-ప్యాక్?, బొగ్గు స్మగ్లింగ్? కేసుతో సంబంధం ఉన్న ఇతర సంస్థలపై సోదాలు ప్రారంభించాం" అని ఈడీ తన పిటిషన్?లో పేర్కొంది. పీఎంఎల్?ఏ కింద జరుగుతున్న సోదాల్లో జోక్యం చేసుకోవద్దని తాము కోరినప్పటికీ, ముఖ్యమంత్రి మమత బెనర్జీ రైడ్స్? జరుగుతున్న ప్రాంగణంలోకి ప్రవేశించారని ఈడీ



తెలిపింది. "చట్టాలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, ఆమె పోలీసుల సాయంతో డిజిటల్ పరికరాలు, కీలకమైన పత్రాలను దర్యాప్తు అధికారి నుంచి బలవంతంగా తీసుకున్నారు. తరువాత సాక్ష్యల చేత బలవంతంగా, 'తనిఖీలు శాంతియుతంగా జరిగాయని, అక్కడ ఏమీ లభించలేదని' రాయించారు. మధ్యాహ్నం 12.15 గంటల సమయంలో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ విధంగా ఆమె ఈడీ అధికారుల చట్టబద్ధమైన విధులను అడ్డుకున్నారు" అని ఈడీ ఆరోపించింది. తమ అధికారుల నుంచి బలవంతంగా తీసుకెళ్లిన ఆధారాలను వారు యాక్సెస్ చేయకుండా, తొలగించకుండా, మార్పులు చేయకుండా నిరోధిస్తూ తక్షణ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని ఈడీ న్యాయస్థానాన్ని కోరింది.

### హైకోర్టుకెళ్లిన టీఎంసీ

మరోవైపు, ఐ-ప్యాక్? దాడుల్లో ఈడీ స్వాధీనం చేసుకున్న పత్రాల దుర్వినియోగం కాకుండా ఈడీని నియంత్రించాలని టీఎంసీ శుక్రవారం కోల్?కతా హైకోర్టును ఆశ్రయించింది. రానున్న ఎన్నికల కోసం టీఎంసీ సిద్ధం చేసుకున్న రహస్య రాజకీయ, ప్రచార వ్యూహాలు, అంతర్గత అంచనాలు, పరిశోధన్? ఇన్?పుట్?లు, ఓటర్ల జాబితాకు సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని ఈడీ స్వాధీనం చేసుకుందని టీఎంసీ ఆరోపించింది. 'ఇది ఏకపక్షంగా, దురుద్దేశపూర్వకంగా, అధికార దుర్వినియోగం చేయడమే'నని పేర్కొంది. ఈ పత్రాలకు, మనీలాండరింగ్? కేసుతో ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష సంబంధం లేదని టీఎంసీ తన పిటిషన్?లో తెలిపింది. ఈడీ దర్యాప్తు ముసుగులో తమ పార్టీకి చెందిన రహస్యాలను చట్టవిరుద్ధంగా చూడడానికి ప్రయత్నిస్తున్నారని, ఇది స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల ప్రక్రియను దెబ్బతీయడమేనని తృణమూల్ కాంగ్రెస్? ఆరోపించింది. ఈడీ చర్యలు, ఆర్టికల్ 21 ప్రకారం కల్పించిన గోప్యత హక్కుకు, ఆర్టికల్ 19 కింద కల్పించిన రాజ్యాంగ హక్కుకు భంగం కలిగిస్తున్నాయని టీఎంసీ పేర్కొంది. ఈడీ స్వాధీనం చేసుకున్న డేటాను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, అందుకో గౌరవీయ న్యాయస్థానం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతున్నామని టీఎంసీ కోరింది.

# రైతన్నలకు గుడ్ న్యూస్.. కొత్త పథకాలు ప్రారంభం

మొదటి పేజి తరువాయి



భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 9 : గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఇవాళ (శుక్రవారం) అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు.

### గోదావరి నీళ్లు వస్తాయి..

బీఆర్ఎస్ పాలనలో మూలనపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారంభోత్సవం చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంప్ హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకో, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

### దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..

దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని తుమ్మల చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. సన్నకారు రైతులకు మేలు చేయాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి 470 బిలియన్ డాలర్స్ వ్యవసాయ రంగం వాటా ఉండేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఉందని వెల్లడించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఉత్తమ కళాశాలగా నిలవాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతులకు మహర్దశ వచ్చిందని తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఆకాశయానంలో అదానీ ఆధిపత్యం

అదానీ సమూహం ఆపరేట్ చేస్తున్న విమానాశ్రయాలకు ట్రాఫిక్‌ను పెంచాలన్న లక్ష్యంతో విదేశీ విమాన సంస్థలకు ఎక్కువ ఎగుమతి హక్కులు అనే కోరికను, మోదీ ప్రభుత్వం ఎదుట అదానీ గ్రూప్ ఒక వ్యూహాత్మక డిమాండ్‌ను పెట్టింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్లై దుబాయ్ వంటి వాయుయాన సంస్థలకు మరిన్ని సీట్లను విడుదల చేయాలని, ఇందులో యుఎఇ, సౌదీ అరేబియా, ఖతార్, సింగపూర్, ఇండోనేషియా, మలేషియాలతో ద్వైపాక్షిక ఒప్పందాలను వేగవంతం చేయాలని అదానీ గ్రూప్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇది భారతదేశానికి చెందిన రెండు అతి పెద్ద ఎయిర్లైన్స్ సంస్థలు, విమానాశ్రయాలు పెట్టుబడిదారుల మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడటానికి దారితీసింది. మూడు మూల శక్తుల మధ్య ఘర్షణను పరిశీలిద్దాం.

పెట్టుబడుల ఆకర్షణలో నంబర్ వన్‌గా ఏపీ

అదానీ గ్రూప్

భారతదేశంలోని ఎనిమిది ప్రైవేట్ విమానాశ్రయాలను ఆపరేట్ చేస్తూ, 2030 నాటికి టెర్మినల్స్, రన్వేలు, ప్రయాణికుల సదుపాయాల కోసం 11.1 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని ఈ గ్రూప్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పెద్ద పెట్టుబడులకు సరిపడా ట్రాఫిక్ లభించాలని ఆసక్తి కలిగి ఉంది. ప్రయాణికులకు మరిన్ని ప్రత్యామ్నాయాలు, సౌకర్యాలు అందించడం భారతీయ విమానాశ్రయాలను ప్రపంచస్థాయి హబ్బులుగా మార్చడానికి కీలకంగా పని చేస్తామ"ని అదానీ గ్రూప్ చెప్తుతుంది. ఇది కేవలం భారతీయ ఎయిర్లైన్స్‌కు పోటీకి సిద్ధంగా ఉన్నాయా లేదా అనే దానిపై ఆధారపడి ఉండకూడదు అని అదానీ గ్రూప్ కేంద్ర ప్రభుత్వానికి తెలిపింది. విమానాశ్రయాల సామర్థ్యాన్ని వృథ చేయడం నేరపూరితమైన వ్యర్థంగా వారు భావిస్తున్నారు.

ఎయిర్ ఇండియా, ఇండిగో

వారి వ్యాపార ప్రయోజనాల కోసం విదేశీ ఎయిర్లైన్స్ ముందుకు రాకుండా కాపాడుకోవాలని ఇవి ఆసక్తి కలిగి ఉన్నాయి. ప్రత్యేకించి పశ్చిమ ఆసియా ఎయిర్లైన్స్, వారి ప్రభుత్వాల నుంచి అపారమైన నగదు మద్దతు, రాయితీలతో పోటీ చేస్తే, అది అన్యాయమైన పోటీగా భావిస్తున్నాయి. విదేశీ ఎయిర్లైన్స్ తీసుకెళ్లే వారికన్నా 70 శాతం కంటే ఎక్కువగా భారతీయ ప్రయాణికులు ఇతర దేశాలకు వెళ్లేవారని, ఆ ఆదాయం భారత సంస్థలకు దక్కకుండా పోతుందని ఎయిర్ ఇండియా సీఈఓ క్యాంప్బెల్ విల్సన్ వాదించారు.

కేంద్ర ప్రభుత్వం

దేశీయ ఎయిర్లైన్స్ పెట్టుబడులను కాపాడటం, అభివృద్ధి చేయడం, విమానాశ్రయాల పెట్టుబడులను వృథ చేయకుండా చూసుకోవడం, ప్రయాణికులకు సరసమైన ధరలను కొనసాగించడం వంటి బహుళ లక్ష్యాలను సమతుల్యం చేయాల్సి ఉంది. 2016 జాతీయ పౌర విమానయాన విధానం, భారతీయ ఎయిర్లైన్స్ తమ ఎగుమతి హక్కులలో 80 శాతం ఉపయోగించిన తర్వాతే అదనపు హక్కులు మంజూరు చేయాలని నియమం చేస్తుంది.

నివేదిక ఏం చెపుతోంది

ఈ చర్చ ఒక సాధారణ వ్యాపార వివాదం కంటే ఎక్కువ. ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం, పెద్ద వ్యాపార సంస్థలు మరియు జాతీయ వ్యూహాత్మక ప్రయోజనాల మధ్య సంక్లిష్ట సంబంధాన్ని చిత్రీకరిస్తుంది. ఈ వ్యాజ్యంలో, ప్రభుత్వం ఏ పక్షనికి మద్దతు ఇస్తుందో తెలియదు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ, ఆర్థిక పరిమాణామాల నేపథ్యంలో మోదీ ప్రభుత్వం తన మిత్రుడు అయిన అదానీ గ్రూప్ వైపే మొగ్గు చూపే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే భారత దేశంలో అన్ని ఆర్థిక వనరులపై, ప్రకృతి సంపదపై ఆధిపత్యం చెలాయించటానికి, అదానీ గ్రూప్ వేగవంతమైన అభివృద్ధి

# సంపాదకీయం

## భారత్ భావనకు 'విద్వేష' ఉపద్రవం

నూతన సంవత్సర శుభాకాంక్షలు. గతించిన సంవత్సరం (2025)లో మీ మనసుపై ముద్ర వేసిన ప్రభావం లేదా ఘటన ఏమిటి? శాశ్వతంగా నిలిచిపోయే దాని జ్ఞాపకాన్ని సువ్యక్తం చేసే పదం ఏమిటి? ఈ సువిశాల దేశంలో అత్యధిక ప్రజలను కదిలించిన మాట ఏమిటి? 2025 సంవత్సరం మనలో మిగిల్చిన మన్నికైన జ్ఞాపకం 'సిందూర్'. పహల్గాంలో అమానుష ఉగ్రవాద దాడికి పాల్పడింది ముగ్గురు పాకిస్థానీ చొరబాటుదారులు. ఈ పాకిస్థానీ దుండగులకు ఆశ్రయమిచ్చి, వారి ఘాతుకానికి సహకరించినది ఇద్దరు భారతీయులు అని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ వెల్లడించింది. పహల్గాం హత్యాకాండకు భారత ప్రభుత్వ ప్రతిస్పందనే 'ఆపరేషన్ సిందూర్'. ఈ సైనిక చర్యలో భారత వాయుసేన, క్షిపణులు, డ్రోన్‌లు పాకిస్థాన్ సైనిక స్థావరాలకు తీవ్ర నష్టం కలిగించాయి. మన దేశానికీ కొంత నష్టం సంభవించింది (ఏ యుద్ధంలోనైనా ఇది అనివార్యం). ముగ్గురు పాకిస్థానీ చొరబాటుదారులు ఒక ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. ఎన్ఐఏ అరెస్ట్ చేసిన ఇద్దరు భారతీయుల వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. ఆపరేషన్ సిందూర్ నిర్వహణ, సాధించిన ఫలితాలపై ఇప్పటికీ పారదర్శకత కొరవడింది. కేవలం నాలుగు రోజులు మాత్రమే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' దేశ ప్రజల మనసులపై శాశ్వత ప్రభావం కలిగించేంత సుదీర్ఘ యుద్ధం కాదు. 2025లో భారత్‌ను నిర్వచించేందుకు యుక్తమైన మరో పదం 'టారిఫ్'. ఆ సేతు హిమాచలం అశేష ప్రజల మాటామంతీ, పిచ్చాపాటీలో ప్రస్తావితమైన, ఇంకా ప్రస్తావితమవుతోన్న పదమది. దానికి దీటైన మరొక పదం 'ట్రంప్' మాత్రమే! ట్రంప్ టారిఫ్‌లు అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలను సంక్లిష్ట సమస్యల్లోకి నెట్టివేశాయి. చాలా దేశాల్లో ఈ సమస్యలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఉదాహరణకు అమెరికాకు భారత్ ఎగుమతులపై ప్రతీకార సుంకాలు, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు జరిమానా విధింపులు కొనసాగుతున్నాయి. అమెరికాకు భారత్ చేస్తున్న ఉక్కు, అల్యూమినియం, జౌళి ఉత్పత్తులు, ముత్యాలు, ఆభరణాలు, సముద్ర ఆహార ఉత్పత్తులు, రసాయనాల ఎగుమతులను ట్రంప్ సుంకాలు ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. అమెరికా, భారత్‌ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం 'సమీప భవిష్యత్తు'లో కుదరనున్నదని 2025 ఏప్రిల్‌లో వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ ప్రకటించారు. 2025 సంవత్సరం ముగిసిపోయింది. ఇప్పటికీ ఆ ఆశావహ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చాలా సుదూర విషయంగానే కనిపిస్తోంది మరి. జీఎస్టీ (వస్తుసేవల పన్ను) మరొక యుక్తమైన పదంగా చెప్పవచ్చు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఈ పన్ను వ్యవస్థ ప్రారంభమయింది. వినియోగదారులకు, వ్యాపార వర్గాలకు అదొక ఉపద్రవం. సముచిత సలహాలు, సూచనలకు కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానే అయినప్పటికీ సానుకూలంగా ప్రతిస్పందించింది. చాలా సరుకులు, సేవలపై జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరించింది. అయినప్పటికీ వర్తకులు, వ్యాపారులు, వాణిజ్యవేత్తలకు పాలనా యంత్రాంగాల నుంచి వేధింపులు, చికాకులు తప్పడం లేదు. కొంతమంది వ్యాపారులు అయితే ఇప్పటికీ జీఎస్టీ విషయంలో తికమక పడుతూనే ఉన్నారు. జీఎస్టీ చట్టాలకు అనుగుణంగా వ్యవహరించడంలో తమకు ఎదురవుతున్న కష్ట నష్టాలకు వర్తకులు, వ్యాపారులు ఎంతో మంది గుండెలు బాదుకుంటూనే ఉన్నారు. కొన్ని ముఖ్యమైన సరుకులపై పన్ను రాయితీ కల్పించారు. అయితే వాటి వినియోగ పరిమాణంతో పోల్చితే ఆ రాయితీ చాలా స్వల్పమైనది మాత్రమే. జీఎస్టీపై ఇచ్చిన రాయితీలతో వినియోగం ఇతోధికంగా పెరుగుతుందని ప్రభుత్వం భావించింది. అయితే దేశ జనాభాలో అధిక ఆదాయమున్న పదిశాతం ప్రజల వినియోగం మాత్రమే పెరిగింది. చెప్పవచ్చిన దేమిటంటే జీఎస్టీ ఇప్పటికీ సామాన్య వినియోగదారులకు చికాకు కలిగిస్తూనే ఉన్నది. 2025 సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థకు '' (స్థిరమైన, మితమైన వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం, తక్కువ నిరుద్యోగంతో ఆర్థిక వ్యవస్థ వర్ధిల్లిన అరుదైన సంవత్సరం) అని ప్రభుత్వ ఆర్భాటంగా చాటించింది. అయితే ఈ ప్రచారార్భాటం చాలా త్వరితంగానే అంతరించిపోయింది. ఆ ఘనమైన మాటగోల్డిలాక్స్ ఇయర్ సూచించే విషయాలు విద్యాధికులకే అపరిచితమైనవి. దీనికి తోడు దేశ జాతీయ గణాంకాల విశ్వసనీయతను అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ ప్రశ్నించింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనతల గురించి మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు మొదలు అర్థశాస్త్ర ఘనాపాఠీలు అయిన విశ్వవిద్యాలయాల ఆచార్యుల వరకూ ఎందరో మాట్లాడారు. అయితే ఉద్యోగాలకై యువజనులు చేసిన ఆందోళనలతో ప్రభుత్వ ప్రాయోజిత 'గోల్డిలాక్స్ ఇయర్' ప్రచారం నిలిచిపోయింది. నిజానికి ప్రధాన ఆర్థిక మాజీ సలహాదారు, తదితరులు చెబుతున్న వాటికంటే చాలా బలహీనతలు దేశ ఆర్థిక వ్యవస్థలో ఉన్నాయి. వాటిని అంగీకరించేందుకు ప్రభుత్వం తిరస్కరిస్తోంది. ఇంకా చెప్పాలంటే... బహుశా, ఆ బలహీనతలను అర్థం చేసుకునేందుకు సైతం ప్రభుత్వం నిరాకరిస్తోంది. సరే, ఒకప్పుడు అందరూ 'లౌకికవాదం' అనే పదాన్ని ప్రస్తావిస్తుండేవారు. లౌకికవాద విలువల గురించి మాట్లాడుతుండేవారు. అయితే ఇప్పుడు ఆ పదం ఎక్కడా విన్పించడం లేదు. తమనుతాము లౌకికవాదులుగా చెప్పుకునే వారి సంఖ్య అంతకంతకూ తగ్గిపోతోంది. రాజ్య వ్యవస్థ కార్యకలాపాల నుంచి మత ప్రమేయ వ్యవహారాలను వేరు చేయడమే లౌకికవాదం. అయితే మత సిద్ధాంతాలపై కాకుండా హేతువు, మానవతావాదంపై లౌకికవాది విలువలు ఆధారపడి ఉంటాయనే అర్థాన్ని ఆ పదం కాలక్రమేణా సంతరించుకున్నది. లౌకికవాద విలువల, విశ్వాసాల తిరోగమనం విద్వేషం ప్రబలిపోయేందుకు దారితీసింది. ప్రతి మతమూ గర్హించిన మానవ స్వభావమది. విద్వేష ప్రసంగాలు, విద్వేష రచనలుగా చెప్పదగినవాటిలో అత్యధికం మతం ఆధారితమైనవి.

## ప్రకృతి హెచ్చరిస్తోంది... వింటున్నారా?



భారతదేశంపై వాతావరణ మార్పుల ప్రభావం ఏడాదికేడాది ఉద్ధృతమవుతోంది. నిరుడు జనవరి నుంచి నవంబరు వరకు 334 రోజులు ఉంటే, వాటిలో 331 రోజులపాటు దేశంలో ఎక్కడో ఒకచోట తుపానులు, వరదలు, అధిక ఉష్ణోగ్రతలు, మట్టిపెళ్లలు విరిగిపడటం వంటివి ఎక్కువగా సంభవించాయి. వీటి దెబ్బకు మొత్తం 4,419 మంది ప్రాణాలు కోల్పోగా, 4.3 కోట్ల ఎకరాల్లో పంటలు నాశనమయ్యాయి. ఇలాంటి విపత్తుల కట్టడికి అంతర్జాతీయ సమాజంతో కలిసి భారత్ తక్షణమే గట్టి చర్యలకు పూనుకోవాలి. నిరుడు దేశవ్యాప్తంగా వడగాడ్పులు కల్లోలపరిచాయి. ఏప్రిల్-జూన్ మధ్య దిల్లీతోపాటు దేశంలో అనేక చోట్ల పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటాయి. ఆ సమయంలో, సహజంగా శీతల వాతావరణం ఉండే హిమాచల్‌ప్రదేశ్ సహా 19 రాష్ట్రాల్లో భానుడి భగభగలు 990 మంది ప్రాణాలను బలిగొన్నాయి. ఇది 2024లో సంభవించిన మరణాలకన్నా మూడు రెట్లు అధికం! వేసవి మండుటెండలు ముగిశాక వర్షాకాలంలో వరదలు, మట్టిపెళ్లలు విరిగిపడటం వల్ల 2,707 మంది మరణించారు. దేశమంతటా పిడుగుపాట్లు, ఉరుములూ మెరుపులతో కూడిన తుపానుల వల్ల మరో 1,500 మంది దుర్మరణం పాలయ్యారు. వాయవ్య భారతం నిరుడు 311 రోజులపాటు ప్రకృతి ప్రకోపాలకు లోనైంది. హిమాచల్‌ప్రదేశ్‌లో అత్యధికంగా 1,459 మరణాలు సంభవించాయి. దక్షిణ భారతంలో అత్యధికంగా ఏపీలో 608 మరణాలు చోటుచేసుకోగా, మధ్యప్రదేశ్‌లో 537, ఝార్ఖండ్‌లో 478 మంది చనిపోయారు. ప్రకృతి ఉత్పాతాల వల్ల మహారాష్ట్రలో 8.4లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. మొంథా వంటి తుపానులు ఆంధ్రప్రదేశ్‌కు రూ.5,300 కోట్ల నష్టం కలిగించాయి. ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు 90 మందిని బలిగొన్నాయి. 50మంది గల్లంతయ్యారు. మొత్తంగా విపత్తుల వల్ల 1,81,459 ఇళ్లు నేలమట్టం కాగా, 77,189 పశువులు మరణించాయి.


### గతి తప్పిన రుతువులు

విపత్తుల వల్ల నిరుడు దేశంలో చాలామంది జీవనాధారం దెబ్బతినిపోయింది. అనేక కుటుంబాలు మానసిక కుంగుబాటుకు లోనయ్యాయి. ఈ నష్టం వెలకట్టలేనిది. బిహార్‌లో మెరుపులు, పిడుగుల వల్ల 250 మంది మరణించారు. ఆకస్మిక వరదల వల్ల పంటలు కోల్పోయిన 80శాతం వ్యవసాయ కుటుంబాలు జీవిక కోసం పంజాబ్, దిల్లీలకు వలసవెళ్లక తప్పలేదు. వీటికితోడు మాదక ద్రవ్యాల సేవనం, మనుషుల అక్రమ రవాణా వంటివీ సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. కలుషిత వరద నీరు వ్యాధులకు దారితీసి, ఆస్పత్రులు కిక్కిరిసిపోయాయి. 54లక్షల మంది నిర్వాసితులయ్యారు. వారిలో అత్యధికులు స్త్రీలూ పిల్లలే. 2050కల్లా 4.5 కోట్ల మంది ప్రకృతి ప్రకోపాల వల్ల నిర్వాసితులవుతారని అంచనా. భారతదేశానికి 1993 నుంచి 2022 వరకు 18వేల కోట్ల డాలర్ల నష్టం సంభవించింది. వాతావరణ మార్పుల వల్ల భారీగా నష్టపోయిన దేశాల్లో భారత్‌ది ఆరో స్థానం. సముద్ర జలాలు వేడెక్కడం వల్ల అరేబియా సముద్రంలో 40శాతం అధిక తీవ్రతతో తుపానులు పుట్టుకొచ్చాయి. వాటివల్ల భారీగా పంటనష్టం సంభవించింది. భవన నిర్మాణం కోసం చెరువులను పూడ్చేసిన నగరాల్లో వరదలు భారీ నష్టాన్ని మిగిల్చిన సంగతిని ప్రభుత్వాలు గుర్తించాలి. వాతావరణ మార్పులతో ఎండలు మండిపోవడం, చలి తీవ్రత పెరుగుతున్నాయి. వాయవ్య, మధ్య భారత రాష్ట్రాల్లో వసంత రుతువు కనుమరుగైంది. ఏప్రిల్‌లో అకాల వర్షాలకు జమ్మూకశ్మీర్, సిక్కింలలో మట్టిపెళ్లలు విరిగిపడ్డాయి. శీతాకాలంలోనూ ఉష్ణతాపం కొనసాగడంతో నేల నెర్రెలు చాస్తోంది. సముద్రాలు వేడెక్కి దక్షిణ సముద్ర తీరం దెబ్బతింటోంది. మహాసముద్రాలు దశాబ్దానికి 0.12 సెంటిగ్రేడ్ మేర వేడెక్కుతున్నాయి. సముద్ర మట్టాలు ఏటా 3.3 మిల్లీమీటర్ల చొప్పున పెరుగుతున్నాయి. నిరుడు జనవరి-సెప్టెంబరు మధ్యకాలంలో 270 రోజులపాటు ప్రకృతి చిర్రుబుర్రులాడింది. 2024లో అలాంటి రోజులు 255 కాగా, 2022లో అవి 241 రోజులే! అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాతావరణ మార్పులు బూటకమంటూ చమురు, బొగ్గుల తవ్వకాలను మరింత ముమ్మరం చేస్తున్నారు. దీనివల్ల వాతావరణ వైపరీత్యాలు మరింత తీవ్రం కానున్నాయి. భారత్ ఎదుర్కొంటున్న సమస్యలే ఇతర వర్ధమాన దేశాలనూ పీడిస్తున్నాయి. కాబట్టి, వాతావరణ మార్పులను తట్టుకోవడానికి సంపన్న దేశాలు ఇస్తామన్న నిధులూ సాంకేతికతలను వర్ధమాన దేశాలు రాబట్టుకోవాలి.

### ఉదాసీనంగా ఉంటే అంతే!


ప్రకృతి ఉత్పాతాలను తప్పించుకోవాలంటే- ముందు బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాల వాడకాన్ని కట్టిపెట్టి పూర్తిగా పునరుత్పాదక ఇంధనాలకు మారాలి. 2030కల్లా కర్బన ఉద్గారాలను కనీసం 45శాతం మేర తగ్గించుకోవాలి. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారానే 50శాతం విద్యుత్తును ఉత్పత్తి చేయడం, వాతావరణం నుంచి కర్బనాన్ని విడగొట్టే సాంకేతికతలను చేపట్టడం వంటివి విధిగా జరగాలి. అడవుల నరికివేత, చెరువుల పూడ్చివేత వంటి అకృత్యాలను అరికట్టి తీరాలి. ముఖ్యంగా ఈశాన్య భారత అడవులను కాపాడుకోవాలి. హిమనీనదాలు కరిగిపోకుండా జాగ్రత్తపడాల్సి ఉంది. దుర్భిక్షాన్నీ అతివృష్టినీ తట్టుకునే పంటల సాగును ప్రోత్సహించడంతో పాటు, ప్రకృతి ప్రకోపాల గురించి రైతులను ముందుగానే అప్రమత్తం చేసే సాంకేతికతలనూ విరివిగా వినియోగించాలి. అన్నదాతలు, వలసదారులు, నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేయాలి. ప్రకృతి వైపరీత్యాలకు అలవాటుపడటం తప్ప, మనం చేసేదేమీ లేదనే ఉదాసీనతను వదిలించుకోవాలి. 'కాప్-30' శిఖరాగ్ర సభ హరిత వాతావరణ నిధిని ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. దాని కింద ప్రతి దేశం వాతావరణ మార్పుల నిరోధ విధానాన్ని రూపొందించి, పక్కాగా అమలు చేయాలి. ఈ విషయంలో భారత్ ఇతర దేశాలకు మార్గదర్శిగా నిలవాలి.

## రెండు పార్టీల కనికట్టు.. నీటిహక్కుల తాకట్టు



నీరు ప్రాథమిక అవసరం. జీవ మనుగడకు మూలం. ప్రతి పౌరుడికీ అందివ్వడం పాలకుల ప్రాథమిక బాధ్యత. అది రాజ్యాంగ హక్కు. దేశంలోని రాష్ట్రాలన్నీ అందుకోసమే తహతహలాడుతున్నాయి. చుక్క చుక్కను ఒడిసిపట్టేందుకు ప్రణాళికలను రూపొందించుకొని ముందుకుసాగుతున్నాయి. రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా రాష్ట్ర జలహక్కుల రక్షణ, ప్రజల ప్రయోజనాల పరిరక్షణే ప్రథమ లక్ష్యంగా చేసుకుని ప్రజాప్రతినిధులు, మేధావి వర్గాలు కలిసికట్టుగా అడుగులు వేస్తున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి వడి వడిగా పరుగులు తీస్తున్నాయి. నీటిహక్కుల రక్షణకు మూకుమ్మడిగానే కాలుదువ్వుతున్నాయి. అదే సమయంలో భేషజాలకు పోకుండా నీటి వినియోగ సామర్థ్యాలను అంతకంతకూ రెట్టింపు చేసుకుంటున్నాయి. పొరుగున ఉన్న కర్ణాటక సర్కారు అందుకు నిలువెత్తు నిదర్శనం. అప్పర్‌తుంగా, అప్పర్‌భద్ర ప్రాజెక్టులను చేపట్టేందుకు ఆ రాష్ట్రం సిద్ధమైంది. ఆల్మట్టి ఎత్తు పెంపునకు, దానికి సమాంతరంగా నావలి రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకుంటున్నది. అవిగాక చిన్నపాటి చెక్‌డ్యామ్‌లను చేపడుతున్నది. మరోవైపు చిన్న రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ మరో సజీవ సాక్ష్యం. గోదావరిలో ఆ రాష్ట్ర వాటాకు చెందిన 148 టీఎంసీల జలాలను తాత్కాలికంగానే కావేరికి తరలిస్తామని కేంద్రం చెప్తున్నా ఒప్పుకోబోయేది లేదని తెగేసి చెప్తున్నది. హడావుడిగా బోధ్‌ఘాట్ ప్రాజెక్టును తెరమీదికి తీసుకువచ్చింది. కేంద్రంలో, ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే కావడం గమనార్హం. ఇక మహారాష్ట్ర సైతం అనేక ఇంట్రారివర్ లింకు ప్రాజెక్టులను చేపట్టేందుకు సిద్ధమైంది. ఇక తెలంగాణ పొరుగునే ఉన్న ఏపీ సైతం మరో ప్రబల సాక్ష్యం. అనుమతులతో పనిలేకుండా, అవార్డులను పట్టించుకోకుండా, పొరుగు రాష్ట్రాల అభ్యంతరాలను పట్టించుకోకుండా కృష్ణా, గోదావరిపై ఇబ్బడి ముబ్బడిగా ప్రాజెక్టులను అనాదిగా చేపడుతున్నది. తాజాగా పోలవరం-నల్లమలసాగర్‌ను చేపట్టేందుకు వడి వడిగా పావులు కదుపుతున్నది. సూటిగా చెప్పాలంటే ఒడిషా, తమిళనాడు ఏ రాష్ట్రంలోనూ సాగునీటి ప్రాజెక్టులపై రాజకీయపార్టీలు పరస్పర కక్ష సాధింపులకు దిగిన దాఖలా లేదు. రాజకీయ ఆరోపణలకు, లేదంటే విధానపరమైన విమర్శలకు పరిమితమయ్యాయే తప్ప కేసులు వేసి, కమీషన్లను పెట్టి, రచ్చకీడ్చి ప్రాజెక్టులను పడావు పెట్టిన చరిత్ర కనబడదు. నీటి వనరులను ఒడిసిపట్టడమే ఏకైక లక్ష్యంగా ఆయా రాష్ట్రాల్లో పార్టీలు విజ్ఞతతో పురోగమిస్తున్నాయి. పొరుగు రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణ ప్రస్తుత రాజకీయ ఏలికల ఆలోచనా సరళి అత్యంత హేయంగా ఉన్నది. వారు అనుసరిస్తున్న విధానాల్లో రాజకీయ ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పూర్తిగా మృగ్యం. ఉమ్మడి రాష్ట్రంలో.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రతిపక్ష హోదాలో.. నేడు అధికారపక్షంగానూ అవలంబిస్తున్న, అమలుచేస్తున్న ప్రణాళికలే ఇందుకు నిదర్శనం. ఇంకా అదే ఉమ్మడి పాలనలో నాటి భావదారిద్ర్యం. నాడు వలసాంధ్ర పాలకులు చేసిన జలకుట్రలను ఏనాడూ అవగాహన చేసుకోలేదు. ప్రశ్నించలేదు. నదీ జలాలు దక్కకూడదనే దురాలోచనతో నీళ్లురాని చోట, కనీస నీటి నిల్వ సామర్థ్యం లేకుండా తెలంగాణ ప్రాజెక్టులను ప్రతిపాదించినా నిలదీయలేదు. సీమాంధ్ర ప్రాజెక్టులకు నిధుల వరదపారిస్తూ.. తెలంగాణ ప్రాంత ప్రాజెక్టులకు నిధులివ్వకుండా.. అంతర్రాష్ట్ర వివాదాల్లోకి నెట్టి పడావుబెట్టినా పట్టించుకోలేదు. దౌర్జన్యంగా ఆర్డీఎస్‌ను బద్దలుకొట్టి.. పోతిరెడ్డిపాడును విస్తరించి నీళ్లను దోచుకెళ్లినా కిక్కురుమనలేదు. నోరు విప్పలేదు. పదవులకు, కాల్వల కాంట్రాక్టుల పనులకు కమీషన్లను దండుకునేందుకు పోటీపడ్డ నేతలే తప్ప న్యాయమైన నీళ్ల వాటా కోసం నిక్కచ్చిగా నిలబడ్డదీ లేదు. ఒక్కరూ కలబడిందీ లేదు. కాంగ్రెస్ నేతల ఆ పాపఫలమే కదా కృష్ణమ్మ, గోదారమ్మ ఏండ్లుగా తెలంగాణ బీళ్లను తడపకుండానే, ఈ గడ్డపై నిలువకుండానే దిగువకు పరుగుపెట్టాయి. తుంగభద్ర నడిగడ్డను కన్నెత్తిచూడకుండానే తరలిపోయింది. భీమా ఏ ధీమాను ఇవ్వలేకపోయింది. వెరసి కరువులకు, ఆకలికి, వలసలకు తెలంగాణ నిలయమైంది. తెలంగాణ వాకిలి పొక్కిలైంది. జీవన విధ్వంసానికి గురైంది. కష్కెడు నీళ్లకు సైతం తండ్లాడింది. ఇదేమీ యుగాల కిందటి చరిత్ర కాదు. పన్నెండేండ్ల కిందటి తెలంగాణ బతుకుచిత్రం, చేదు వాస్తవం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరమైనా కాంగ్రెస్ నేతల తీరు మారింది లేదు. రాజకీయాలే తప్ప విశాల తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఉమ్మడి పాలకులు జల కుట్రలను ఛేదించేందుకు అకుంఠిత దీక్షతో కేసీఆర్ పూనుకుంటే, పొరుగు రాష్ట్రాలకు వంతపాడుతూ, రాష్ట్ర నీటి హక్కులను పణంగా పెడుతూ అడుగడుగునా అడ్డునిలిచే ప్రయత్నమే చేశారు. తెలంగాణ సోయితో.. భావి తెలంగాణ నీటి అవసరాలపై కచ్చితమైన అంచనాలతో.. కృష్ణా, గోదావరిలో న్యాయమైన వాటాల మేరకు జలాలను వినియోగించుకోవాలనే లక్ష్యంతో.. చుక్క చుక్కను ఒడిసిపట్టి.. తెలంగాణ మూలమూలకూ పారించాలనే సదాశయంతో ప్రాజెక్టుల రీడిజైన్‌ను చేపడితే నిందలేశారు. నీళ్లు లేని చోట ప్రతిపాదించిన ప్రాజెక్టులను సమృద్ధిగా నీళ్లున్న చోటుకు మార్చితే తప్పుబట్టారు. వరద వచ్చిన సమయంలోనే, అతితక్కువ కాలంలోనే ఎక్కువ నీళ్లను ఎత్తిపోసుకునేందుకు వీలుగా పెద్ద పంపులను పెడితే కమీషన్లను అంటగట్టేందుకు యత్నించారు. తెలంగాణ భౌగోళిక అవసరాలకనుగుణంగా, నీటిరంగ నిపుణుల సూచనల మేరకు నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు భారీ రిజర్వాయర్లను నిర్మిస్తే రైతులను ఎగదోసి అడ్డుకునేందుకూ యత్నించి విఫలమయ్యారు. చచ్చినోళ్ల పేరిట ప్రాజెక్టులపై కేసులు వేసి అభాసుపాలయ్యారు. ప్రతిపక్షంగా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేయడం మాని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం.. సీతమ్మసాగర్, డిండి, గౌరవెల్లి, మల్లన్నసాగర్ పనులను అడ్డుకునేందుకు కోర్టుల్లో దావాలు వేసి తెలంగాణను దగా చేసేందుకు సైతం తెగించారు. చెరువులు తవ్వినా, పూడిక తీసినా, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం తలపెట్టినా రాద్ధాంతం. కాళ్లలో కట్టెలు పెట్టే రాజకీయం. ఇదే కాంగ్రెస్ అనుసరించిన విధానం. దశాబ్దాల పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన కేసీఆర్‌ను పదేండ్లలో ఏనాడూ మాటవరుసకైనా ప్రశంసించిన పాపాన పోలేదు కాంగ్రెస్ నేతలు. సూటిగా చెప్పాలంటే పొరుగు రాష్ట్రాల కన్నా ఎక్కువగా రాష్ట్ర ప్రాజెక్టులను తెలంగాణ కాంగ్రెస్ నేతలే బద్నాం చేయ పూనుకోవడం అత్యంత విచారకరం. తెలంగాణకు విషాదకరం. పార్టీ ఏదైనా కానీ, అధికారంలోకి వచ్చాక తీరు మారాలె. రాజకీయాలు వేరు. ప్రభుత్వం వేరు. రాష్ట్ర ప్రయోజనాలు, భవిష్యత్ తరాల బాధ్యత మోస్తున్నామనే భావనతో మెలగాలె. విజ్ఞతను ప్రదర్శించాలె. వివేకంతో వ్యవహరించాలె. వివేచనతో అడుగులు వేయాలె. కాలం మారినా కాంగ్రెస్‌లో ఇప్పటికీ ఆ సోయి కానరాకపోవడమే విషాదకరం. ఉమ్మడి పాలకుల కుట్రపూరిత ప్రణాళికలే భేష్ అంటూ కీర్తించడమే కాదు, వాటినే అనుసరిస్తుండటమే కాంగ్రెస్‌కు తెలంగాణ సోయి లేదనే సత్యాన్ని పట్టిచూపుతుంది. కాంగ్రెస్ భావదారిద్ర్యానికి, వదిలిపోని బానిస తత్వానికి అద్దం పడుతుంది. రేవంత్ సర్కారు గత రెండేండ్లుగా అనుసరిస్తున్న విధానాలు, సాగునీటి ప్రణాళికలే అందుకు నిలువెత్తు నిదర్శనం. అధికార పగ్గాలను చేతబట్టిన వెంటనే కాళేశ్వరంపై కక్షసాధింపులు మొదలయ్యాయి. శ్వేతపత్రాల పేరిట రాద్ధాంతాలు, కమిషన్లు, విజిలెన్స్ ఎంక్వయిరీలు.. నివేదికల పేరిట తెలంగాణ కల్పతరువైన ప్రాజెక్టును మూలకునెట్టింది. ఎదురెక్కిన గోదావరిని మళ్లీ ఏపీకి సద్దికడుతున్నది. దిగువకు పారకం పెడుతున్నది. మరోవైపు ఏపీ జల దోపిడీకి అడ్డుచక్రం వేసేందుకు.. తెలంగాణకు నీటిభరోసా కల్పించేందుకు చేపట్టిన పాలమూరు లిఫ్ట్‌నూ నిర్లక్ష్యం చేస్తున్నది. పనులను పూర్తిచేసి కృష్ణమ్మను ఒడిసిపట్టే అవకాశం ఉన్నా రెండేండ్లుగా పడావు పెడుతున్నది. కృష్ణా జలాల దోపిడికి కొమ్ముకాస్తున్నది. ప్రాజెక్టు కాల్వల టెండర్ల రద్దు, భీమా నీటి కోటాలో కోతలు, గ్రావిటీని కాదని.. ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రణాళికలన్నీ తారుమారు చేశారు. ఆయకట్టు కుదింపులు, తొలగింపులు, చెక్‌డ్యామ్‌ల పేల్చివేతలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఉన్న ఆయకట్టుకే నీరివ్వలేని జూరాలపై కొడంగల్ లిఫ్ట్ పేరిట అదనపు భారం మోపే అనాలోచిత నిర్ణయాలే ఉదాహరణలు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులే లేవని ప్రభుత్వ పెద్దలే కోడై కూస్తూ కుట్రలకు అస్త్రాలు అందించడమే కాంగ్రెస్ సోయిలేని తనానికి దర్పణం. తెలంగాణ దౌర్భాగ్యం. ఇక రాష్ట్రంలో బీజేపీ నేతలదీ అదే తీరు. 'మీ అందరికీ ఒకటే విజ్ఞప్తి.

## ఉప్పు కయ్యల్లో సిరుల సాగు



ఉప్పు అనగానే సాధారణంగా వంటలే గుర్తొస్తాయి. అయితే, పారిశ్రామికంగానూ ఉప్పు వినియోగం పెరుగుతోంది. ఈ క్రమంలో ఇండియా పెద్దమొత్తంలో విదేశాలకు ఉప్పును ఎగుమతి చేస్తోంది. అదే సమయంలో సంబంధిత పరిశ్రమలో పనిచేస్తున్నవారి సంరక్షణకూ పలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చైనా, అమెరికాల తరవాత ఉప్పు ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో నిలుస్తోంది. 1947లో దేశంలో ఉప్పు ఉత్పత్తి 19 లక్షల టన్నులుంటే, 2022-23 నాటికి అది 3.91 కోట్ల టన్నులకు పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశీయ అవసరాలకు యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి ఉప్పును దిగుమతి చేసుకునేవాళ్లం. నేడు ఉప్పు ఉత్పత్తిలో ఇండియా స్వయంసమృద్ధి సాధించడమే కాకుండా మిగులు ఉప్పును విదేశాలకు ఎగుమతి చేస్తోంది. 2023-24లో దాదాపు 44 కోట్ల డాలర్ల విలువైన 1.44 కోట్ల టన్నుల ఉప్పును విదేశాలకు పంపించింది. ప్రపంచ ఉప్పు ఎగుమతుల్లో మన వాటా సుమారు పది శాతం. 2030 నాటికి విశ్వవ్యాప్తంగా ఉప్పు మార్కెట్ విలువ 4,860 కోట్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో అందివచ్చే ఎగుమతి అవకాశాలను ఇండియా అందిపుచ్చుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ

భారత్‌లో సముద్రపు నీరు, ఉప్పునీటి సరస్సులు, భూగర్భ, రాతి నిక్షేపాలు ఉప్పు ఉత్పత్తికి ప్రధాన వనరులు. దేశవ్యాప్తంగా దాదాపు 7.47 లక్షల ఎకరాల్లో ఉప్పు సాగవుతోంది. వేల సంఖ్యలో ఉత్పత్తిదారులున్నారు. దేశీయ ఉప్పు ఉత్పత్తిలో గుజరాత్ 87.4శాతం వాటాతో అగ్రభాగాన నిలుస్తోంది. తమిళనాడు (4.7శాతం), రాజస్థాన్ (6.7శాతం)లు తరవాతి స్థానాల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, పశ్చిమ్ బెంగాల్, గోవా, హిమాచల్‌ప్రదేశ్, డామన్ దయ్యూలలోనూ ఉప్పు ఉత్పత్తి అవుతోంది. దేశంలో ఏటా మానవ వినియోగానికి సగటున 74 లక్షల టన్నులు, పారిశ్రామిక వినియోగానికి సుమారు 125 లక్షల టన్నుల ఉప్పు అవసరమవుతోంది. పారిశ్రామికంగా పెరిగిన డిమాండు దృష్ట్యా చైనా, జపాన్, ఆగ్నేయ ఆసియా దేశాలకు మన ఉప్పు ఎక్కువగా ఎగుమతి అవుతోంది. మొత్తం వంద దేశాలకు మన ఉప్పు వెళ్తోంది. అయోడైజ్డ్ ఉప్పు, రాతి ఉప్పు, హిమాలయన్ పింక్ సాల్ట్‌లను సహజంగా వంటల్లో వాడతారు. అంతే కాకుండా రసాయన, తోలు, గాజు, ప్లాస్టిక్ పరిశ్రమల్లో, క్లోరిన్, సోడాయాష్, కాస్టిక్ సోడా తయారీలోనూ ఉప్పును వినియోగిస్తారు. రహదారులపై మంచును కరిగించడానికీ ఉప్పు తోడ్పడుతుంది. ఈ క్రమంలో శీతల దేశాలకూ ఉప్పు ఎగుమతి అవుతోంది. ఆక్వా పరిశ్రమలోనూ దాని వినియోగం అధికమైంది. ఆంధ్రప్రదేశ్‌లోని 974 కిలోమీటర్ల తీర ప్రాంతంలో దాదాపు 20 వేల ఉప్పు కొఠారులు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా నౌపడ, చినగంజాం, ఇస్కపల్లి, కాకినాడ, కృష్ణపట్నం తదితర ప్రాంతాల్లో ఉప్పు ఎక్కువగా ఉత్పత్తి అవుతోంది. జనవరి నుంచి జూన్ వరకు పంటకాలం ఉంటుంది. 'ఆంధ్రప్రదేశ్ ఉప్పుగిన్నె'గా శ్రీకాకుళం జిల్లాలోని నౌపడ ప్రసిద్ధి చెందింది.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉప్పు పరిశ్రమలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారు. అయితే, ఉప్పు కొఠారులకు వెళ్లడానికి సక్రమమైన రహదారులే చాలా చోట్ల కనిపించవు.

## తపస్పల్లి గ్రామంలో శిథిల గ్రామపంచాయతీ భవనంపై వివాదం..




కొమురవెల్లి/**ఆకాంక్ష జనవరి 09:**సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని తపస్పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామంలో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రమాదకర స్థితిలో ఉన్న ఈ భవనం ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉందని భావించిన గత గ్రామపంచాయతీ సెక్రటరీ లోకేష్ రెడ్డి ఐదు సంవత్సరాల క్రితమే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని హనుమాన్ టెంపుల్ సమీపంలోని మరో భవనానికి తరలించారు. భద్రతా కారణాల దృష్ట్యా అప్పట్లో తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు కూడా సమర్థించారు. అయితే తాజాగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ పుట్ట కనకరాజు శిథిలావస్థలో ఉన్న పాత గ్రామ పంచాయతీ భవనానికి నామమాత్రపు మరమ్మతులు చేపట్టించి, వాటిపై బిల్లులు పెట్టి లబ్ధి పొందాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ప్రజలు ఎంతగా సూచించినా, హెచ్చరించినా పట్టించుకోకుండా రిపేర్ పనులు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల మాటల్లో చెప్పాలంటే, పూర్తిగా శిథిలమైన భవనాన్ని కొంత రిపేర్ చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదని, అది ఎప్పటికైనా కూలిపోయే ప్రమాదం తప్పదని అంటున్నారు. భద్రతా ప్రమాణాలు లేని ఈ భవనాన్ని పూర్తిగా డిస్మాంటిల్ చేసి, నూతనంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేస్తున్నారు. కేవలం కమిషన్ల కోసమే ప్రజాధనాన్ని వృథ చేస్తూ ఈ రిపేర్ పనులు చేపడుతున్నారని గ్రామస్తులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో కొమురవెల్లి మండల అధికారులు, సంబంధిత శాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని, శిథిలావస్థలో ఉన్న భవనంపై జరుగుతున్న నామమాత్రపు మరమ్మతులను నిలిపివేయాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని తపస్పల్లి గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ ప్రజల భద్రతను, ప్రభుత్వ ఆస్తుల సరైన వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని అధికార యంత్రాంగం స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## పరీక్షల నిర్వహణ కార్యదర్శి కురుమయ్యకు ఘన సన్మానం...



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 09:** నాగర్‌కర్నూలు జిల్లా పరీక్షల నిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి. కురుమయ్యను పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.జిల్లా విద్యాశాఖ పరిధిలో పాఠశాల పరీక్షల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించే కీలక బాధ్యత కురుమయ్యకు అప్పగించడాన్ని ఉపాధ్యాయులు హర్షాతిరేకాలతో స్వాగతించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే పరీక్షల నిర్వహణలో నిబద్ధత, పారదర్శకత, క్రమశిక్షణ అవసరమని, ఈ లక్షణాలు కురుమయ్యలో పుష్కలంగా ఉన్నాయని ఉపాధ్యాయులు ప్రశంసించారు.విద్యా రంగంలో ఆయనకు ఉన్న అనుభవం, పరిపాలనా నైపుణ్యం జిల్లాలో పరీక్షల నిర్వహణను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే. రమేష్, సాయిబాబు, సురేందర్, భాస్కర్, అజీమ్, నాగరాజు, మంజుల, లావణ్య తదితరులు పాల్గొని కురుమయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మినిస్టీరియల్ ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 09:** నాగర్‌కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని జిల్లా కార్యాలయం, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఉప ఆరోగ్య కార్యాలయాలలో పనిచేస్తున్న మినిస్టీరియల్ సిబ్బంది శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశమై మినిస్టీరియల్ ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా సుదర్శన్‌ను, కార్యదర్శిగా విజేందర్‌ను, కోశాధికారిగా నదీమ్ సల్మాన్‌ను ఎంపిక చేశారు. అసోసియేట్ అధ్యక్షునిగా భరత్ కుమార్‌ను, ఉపాధ్యక్షులుగా బుచ్చయ్య, హరికృష్ణ, వెంకటేశ్వర రెడ్డిఅబశ్రీశ్రీలను ఎన్నుకున్నారు. మహిళా ఉపాధ్యక్షులుగా అవనిజ, పార్వతమ్మలను నియమించారు.ఉప కార్యదర్శులుగా వెంకటేష్, జ్ఞానేశ్వర్, అన్వర్ బేగం, ప్రియాంకలను, నిర్వహణ కమిటీ కార్యదర్శిగా నాగయ్యను, సాంస్కృతిక కార్యదర్శిగా చెన్న కేశవ్‌ను ఎంపిక చేశారు. జిల్లా అడక్ కమిటీ సభ్యుడిగా పి. కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ మాట్లాడుతూ, మినిస్టీరియల్ ఫోరం ద్వారా ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీ రెండేళ్లపాటు ఫోరం సేవలను అందిస్తుందని ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## సంక్రాంతి సంబరాల్లో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన..




నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 09:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థులు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి వేడుకలు పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులతో, సంప్రదాయ వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించగా, చిన్నారులు తమ ప్రతిభను చాటుతూ అందమైన రంగవల్లులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. బాలబాలికలు రకరకాల వేషధారణలో కనిపిస్తూ కోలాటాలు, సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమారాణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మిద్దె మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. సంక్రాంతి వంటి పండుగలు విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణతో పాటు ఉపాధ్యాయులు ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, లావణ్య, చెన్నమ్మ భారతి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. గ్రామంలో సంక్రాంతి సంబరాలు విద్యార్థుల ప్రతిభతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం...

### మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య...




భద్రాచలం/**ఆకాంక్ష జనవరి 09:** రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టాలంటే రవాణా శాఖ అధికారుల చర్యలతో పాటు ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం తప్పనిసరిగా అవసరమని భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య పేర్కొన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026లో భాగంగా భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యాలయానికి వివిధ సేవల కోసం వచ్చిన దరఖాస్తుదారులు, వాహన దారులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్‌ను కచ్చితంగా వినియోగించాలని సూచించారు. అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ, రోడ్డు భద్రతను వ్యక్తిగత బాధ్యతగా భావించాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్‌లను గౌరవించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు భయాందోళనలకు లోనుకాకుండా ముందుకొచ్చి సహాయం చేస్తే అనేక ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ అవగాహనతో వ్యవహరిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని సంగం వెంకట పుల్లయ్య తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై జాగ్రత్తను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకేరోజు 23 డెలివరీలు...

### మేటర్నిటీ విభాగం వైద్యులు, మిడ్‌వైఫరీ నర్సింగ్ సిబ్బంది కృషి ప్రశంసనీయం..



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 09:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మేటర్నిటీ విభాగంలో ఒకేరోజు 24 గంటల వ్యవధిలో 23 డెలివరీలు విజయవంతంగా నిర్వహించడంతో ఆసుపత్రి సిబ్బంది విశేష ప్రశంసలు అందుకున్నారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గర్భిణీలకు సురక్షితమైన ప్రసవ సేవలు అందించినట్లు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని స్త్రీ వైద్య నిపుణులు,వైద్యులు, మిడ్ వైఫరీలు, నర్సింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గర్భిణీ పరీక్షలు, సాధారణ మరియు సిజేరియన్ డెలివరీలను 24 గంటల పాటు నిరంతరంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. నూతన సంవత్సర ప్రారంభంలో 12 సాధారణ ప్రసవాలు, 11 అత్యవసరంగా ఎంపిక చేసిన సిజేరియన్ డెలివరీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమా, డాక్టర్ సుప్రియ, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సౌమ్య, డాక్టర్ కవిత నేతృత్వంలో వైద్య బృందం ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రసవ సేవలను సమర్థవంతంగా నిర్వహించిందని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ అమ్రిన్ షరీఫ్, డాక్టర్ గంటి శృతి, డాక్టర్ సనా ఫాతిమా, డాక్టర్ కవితలను ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రిలో సాధారణ డెలివరీలు నిర్వహించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన 9 మంది మిడ్‌వైఫరీ నర్సింగ్ అధికారులు అందుబాటులో ఉన్నారని, అత్యవసర పరిస్థితుల్లో ఫిట్స్, బీపీ, షుగర్ వంటి సమస్యలతో వచ్చే గర్భిణీలను గుర్తించి తక్షణ వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ శేఖర్ వివరించారు. మొదటి, రెండో ప్రసవాలు సిజేరియన్ అయిన మహిళలకు అవసరమైనప్పుడు ఎంపిక చేసి సిజేరియన్ డెలివరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి నెల సగటున 400కు పైగా డెలివరీలు జరుగుతున్నాయని, ప్రసవం అనంతరం బాలింతలను 102 అంబులెన్స్ ద్వారా సురక్షితంగా ఇంటికి పంపిస్తున్నట్లు తెలిపారు. నవజాత శిశువుల ఆరోగ్యాన్ని చిన్నపిల్లల వైద్య నిపుణులు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, డాక్టర్ శిరీష, డాక్టర్ శ్రావణి, డాక్టర్ నికిత, డాక్టర్ సాత్విక, డాక్టర్ మౌనిక, డాక్టర్ కావ్య అనస్థీషియా వైద్యులు, నర్సింగ్ అధికారులు సువేద, ప్రసన్న, రూప, పద్మ, చంద్రకళ, సంగీత, పద్మావతి, రేణుక, జరీనా, శివలీల, రేవతి, గౌతమి, కమల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డు అభివృద్ధే లక్ష్యం...

### గ్రామ సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు...



నాగర్‌కర్నూల్ టౌన్ /**ఆకాంక్ష జనవరి 09:** మండల కేంద్రంలోని ప్రతి వార్డు అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని గ్రామ సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు నాయకత్వంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ముందుకు సాగుతోంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ పాలకవర్గ సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపడుతున్నారు.ఈ క్రమంలో శుక్రవారం 9, 10, 11వ వార్డుల్లో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు విస్తృతంగా పర్యటించారు. ప్రతి వీధిని సందర్శిస్తూ మౌలిక సదుపాయాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. వీధుల్లో చెత్త సేకరణ తీరును, పారిశుధ్య కార్మికుల పని తీరును గమనించి అవసరమైన సూచనలు చేశారు. డ్రైనేజీ కాలువల్లో నీరు నిలవకుండా పూడికతీత పనుల అవసరాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అలాగే ప్రతి ఇంటికీ త్రాగునీరు సక్రమంగా అందుతున్నదీ లేనిదీ నిశితంగా పరిశీలించారు. ప్రజల ప్రధాన అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సమస్యలను అక్కడికక్కడే గుర్తించి పరిష్కార మార్గాలను చర్చించారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డమీది మహేష్, వార్డు సభ్యులు బెల్లే శివలింగం, మంగి శాంతయ్య, కళ్యాణ్ కరి నేతాజీ, రంగా నరేందర్, ఆలూరి గంగాధర్, పాత్లవత్ పాండు పాల్గొన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులు కంపిల్ల మల్లయ్య, జాజాల ఆంజనేయులు, ఇరుగంటి నరసింహ తదితరులు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధికి పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు.



## వసురాం తాండా గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం...



నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 09:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని వసురాం తాండా గ్రామ పంచాయతీలో నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన రాత్లావత్ విజయ దీప్ల, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన రాత్లావత్ హన్మీ దేవ్‌లకు నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి శనివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకొని ప్రజాప్రతినిధులు ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ అధ్యక్షుడు హరీశ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ దీప్ల నాయక్, రాత్లావత్ దేవ నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ద

## శ్రీపాద కాలనీలో క్రికెట్ క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ...




మంథని/**ఆకాంక్ష జనవరి 09:** మంథని పట్టణ పరిధిలో గల 1వార్డు శ్రీపాద కాలనీ లో మెగా టోర్నమెంట్ ను ఈ నెల 8వ తేదీన ప్రారంభించిన సందర్భంగా 'శ్రీపాద కాలనీ 11టీం' క్రీడాకారులు అయిన 24మంది యువకులకు శుక్రవారం శ్రీపాద కాలనీ మాజీ వార్డు సభ్యులు ఆకుల కవిత – శ్రీనివాస్ ఆధ్వర్యములో క్రీడాకారులకు టీషర్టు లు పంపిణీ చేశారు. అదే విధంగా టోర్నమెంట్ కి అవసరం అయినటువంటి స్టేజ్ సౌండ్ సిస్టమ్, మరి కొన్ని సదుపాయాలు సమకూర్చరు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మెన్ కొత్త శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పాప రావు, పురుషోత్తం రెడ్డి, మెడివెల్లి చిన్న, టోర్నమెంట్ ఆర్గనైజర్లు రాకేష్, రాజేష్,రవి, ధనుంజయ్, నితిన్, కళ్యాణ్ , క్రీడాకారులు బన్నీ,నవీన్, జావిద్, గణేశ్,సాయి,రాకేష్,వంశీ, యశ్వంత్,రాజశేఖర్,భాస్కర్,మారుతి, మని, ఆరిఫ్ ,మణికంఠ, సాయి, చేమంతుల మల్లేష్,నరేష్ లు పాల్గొన్నారు.

## మంథని కాకతీయ హై స్కూల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు




మంథని/**ఆకాంక్ష జనవరి 09:** మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలోముందుగా భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. విద్యార్థులు సంక్రాంతి పండుగకు సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరము పాఠశాల విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల లో గెలుపొందిన వారికి ఆదిత్య హాస్పిటల్ మరియు కేకే క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ కళ్యాణి కుకడపు వారు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిరీష పిల్లలను భోగిపళ్ళతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పండగలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. ఈ సంబరాలలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత్‌ను ట్రంప్ గౌరవించాల్సిందే: వెంకయ్య నాయుడు

### అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు.

భారత్‌ను ట్రంప్ గౌరవించాల్సిందే: వెంకయ్య నాయుడు అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయ గ్రౌండ్స్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. రైతు బిడ్డగా పుట్టిన నాకు రైతులంటే ఎంత అభిమానమో రైతులకు సంబంధించిన పండుగలన్నా అంతే ఆసక్తి. తెలుగు లోగిళ్ళకు తొలి కాంతిని తీసుకువచ్చే సంక్రాంతి, అచ్చంగా తెలుగు రైతుల పండుగ.

### పండుగ అంటే కొత్తబట్టలు మాత్రమే కాదు

పండుగ అంటే కొత్తబట్టలు, పిండి వంటలే కాదు, మన సంస్కృతి సంప్రదాయాలు.

# ఒక్క ఏడాదిలోనే ఎన్ని లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయో తెలుసా? కంపెనీలతో పాటే దేశానికి లాభమేంటంటే?



2025లో గ్రామీణ భారత్‌లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు జరిగాయి, ఇది బలమైన ఆర్థిక వ్యవస్థను సూచిస్తుంది. వ్యవసాయ ఆదాయం పెరగడం, మంచి పంటలు రైతుల కొనుగోలు శక్తిని పెంచాయి. మహీంద్రా వంటి కంపెనీలు అధిక లాభాలు పొందాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామీణ భారత్ గ్రాఫ్ వేగంగా మారుతోంది, దాని ప్రత్యక్ష ప్రభావం ట్రాక్టర్ మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. 2025లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గతంలో కంటే బలంగా మారుతున్నాయని సూచిస్తున్నాయి. వ్యవసాయ ఆదాయం, మెరుగైన పంటలు, నగదు ప్రవాహం రైతుల విశ్వాసాన్ని పెంచడమే కాకుండా ట్రాక్టర్ కంపెనీలకు, వాటి అనుబంధ స్టాక్‌లకు కూడా ప్రోత్సాహాన్ని అందించాయి. ఫీూణాూ డేటా ప్రకారం.. 2025 క్యాలెండర్ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 9.97 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఈ సంఖ్య 2024తో పోలిస్తే 11 శాతానికి పైగా పెరుగుదలను సూచిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పంట పరిస్థితులు మెరుగుపడుతున్న సమయంలో రైతుల కొనుగోలు శక్తి పెరిగిన సమయంలో ఈ అమ్మకాలు జరిగాయి. ట్రాక్టర్లకు డిమాండ్ పెరగడానికి అతిపెద్ద కారణం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితి బలోపేతం కావడం. ఖరీఫ్ పంట బాగా ఉండటం, వాతావరణం అనుకూలంగా ఉండటం, జలాశయాల్లో నీరు పుష్కలంగా ఉండటం వల్ల రబీ పంటలు నాటడానికి ప్రోత్సాహం లభించింది. దీనివల్ల రైతులకు నగదు అందింది, పెద్ద వ్యవసాయ పరికరాల కొనుగోలు పెరిగింది. అందుకే ట్రాక్టర్ మార్కెట్లో డిమాండ్ సంవత్సరం చివరి నాటికి మరింత పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ మార్కెట్లో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంది. 2025లో కంపెనీ అత్యధిక ట్రాక్టర్లను విక్రయించి, దాదాపు 24 శాతం మార్కెట్ వాటాను చేరుకుంది. స్వరాజ్ ట్రాక్టర్లు, ఇంటర్నేషనల్ ట్రాక్టర్లు కూడా అగ్రశ్రేణి ఆటగాళ్లలో ఉన్నాయి. ూాఖీజు, ఎస్కార్ట్స్ కుబోటా, జాన్ డీర్ ఇండియా, ఐషర్ ట్రాక్టర్లు కూడా బలమైన అమ్మకాలను నమోదు చేశాయి.

### స్టాక్ మార్కెట్ కూడా లాభపడుతోంది

ట్రాక్టర్ అమ్మకాలు స్టాక్ మార్కెట్‌లో కూడా ప్రతిబింబిస్తున్నాయి. గ్రామీణ భారతదేశంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న కంపెనీల షేర్లపై పెట్టుబడిదారులు ఆసక్తిని పెంచుకున్నారు. బలమైన అమ్మకాలు, మెరుగైన మార్జిన్లు, భవిష్యత్ వృద్ధి అంచనాలు ఈ స్టాక్‌లకు మద్దతు ఇచ్చాయి. గత మూడు నెలల్లో కంపెనీ పనితీరును పరిశీలిస్తే, దాని షేర్లు 6.14 శాతం లాభపడ్డాయి. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.3,724 వద్ద ట్రేడవుతున్నాయి. ఇంకా గత మూడు నెలల్లో ఐషర్ మోటార్స్ స్టాక్ 8.5 శాతం రాబడిని ఇచ్చింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.7,551 వద్ద ట్రేడవుతున్నాయి.

# నీళ్లు, పాల కంటే పెట్రోల్ వెరీ చీప్.. లీటర్ వాటర్ బాటిల్ ఎంతో తెలిస్తే అవాక్కవడం పక్కా.. ఎక్కడంటే..?




ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశం.. కానీ అక్కడ లీటరు పెట్రోల్ కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువ. ఒకప్పుడు సిరిసంపదలతో తులతూగిన దేశం, నేడు తిండి కోసం చెత్తకుప్పలను వెతుక్కునే స్థితికి ఎలా చేరింది..? అసలు వెనిజులా ఎందుకు కుప్పకూలింది? మదురో పతనం వెనుక ఉన్న అసలు కారణాలేంటి అనేది తెలుసుకుందాం.. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశం, ఒకప్పుడు లాటిన్ అమెరికాలోనే అత్యంత సంపన్నమైన దేశంగా వెలుగొందిన వెనిజులా నేడు తీవ్ర సంక్షోభంలో ఉంది. అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్టుతో ఆ దేశంలో 13 ఏళ్ల సుదీర్ఘ పాలన అకస్మాత్తుగా ముగిసింది. అయితే ఈ రాజకీయ మార్పు వెనుక దశాబ్దాల కాలపు ఆర్థిక విధ్వంసం, ఆకలి కేకలు, అణచివేత దాగి ఉన్నాయి. వెనిజులా ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. అక్కడ నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయి. ఆశ్చర్యకరంగా.. లీటరు పెట్రోల్ ధర కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువగా ఉంది.

### రేట్లు ఇలా

**పెట్రోల్ 1 లీటరు రూ. 45.10**
**పాలు 1 లీటరు రూ. 160.60**
**వాటర్ బాటిల్ ఉ రూ. 223.70**
**వంట నూనె ఉ రూ. 315 ఉ 405**

చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నా.. అమెరికా ఆంక్షలు, సరఫరా గొలుసు దెబ్బతినడంతో స్వచ్ఛమైన తాగునీరు అక్కడ ఒక విలాసవంతమైన వస్తువుగా మారిపోయింది.

### ఆర్థిక పతనానికి కారణాలేంటి?

నికోలస్ మదురో నాయకత్వంలో వెనిజులా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి: చమురుపై అతిగా ఆధారపడటం: వ్యవసాయం, తయారీ రంగాలను విస్మరించి కేవలం చమురుపైనే దేశం ఆధారపడింది. 2010లో చమురు ధరలు పడిపోవడంతో ఆదాయం ఒక్కసారిగా ఆగిపోయింది. పతనం: ప్రభుత్వ చమురు సంస్థ ూణుూూ రాజకీయీకరణకు గురైంది. నైపుణ్యం లేని విధేయులకు పదవులు ఇవ్వడం, నిర్వహణ లోపం వల్ల ఉత్పత్తి భారీగా క్షీణించింది. అధిక ద్రవ్యోల్బణం: ఆదాయం లేక ప్రభుత్వం విచ్చలవిడిగా కరెన్సీని ముద్రించింది. దీనివల్ల బొలివర్ కరెన్సీ విలువ సున్నాకి పడిపోయింది. 2021లో ప్రభుత్వం కరెన్సీ నోట్లపై ఏకంగా ఆరు సున్నాలను తొలగించాల్సి వచ్చింది. ఒక కిలో చికెన్ కొనాలన్నా సంచులతో డబ్బులు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.


### ఆకలి చావులు ఉ సామూహిక వలసలు

2021 నాటి నివేదికల ప్రకారం.. వెనిజులాలో 94శాతం జనాభా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. ఆహారం దొరకక ప్రజలు చెత్త కుప్పల్లో వెతుక్కునే దుస్థితి నెలకొంది. ఈ కష్టాలు భరించలేక దాదాపు 60 లక్షల మంది ప్రజలు కొలంబియా, బ్రెజిల్ వంటి పొరుగు దేశాలకు వలస వెళ్ళిపోయారు. ఇది ఆధునిక చరిత్రలోనే అతిపెద్ద మానవతా సంక్షోభాలలో ఒకటిగా నిలిచింది.

### వివాదాలు.. అణచివేత

2013లో హ్యూగో చావెజ్ మరణం తర్వాత పగ్గాలు చేపట్టిన మదురో, అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజాస్వామ్య విలువలని తుంగలో తొక్కారనే విమర్శలు ఉన్నాయి. 2018, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని అంతర్జాతీయ సమాజం మదురో ప్రభుత్వాన్ని గుర్తించడానికి నిరాకరించింది. ప్రతిపక్షలను అణచివేయడం, మీడియాపై ఆంక్షలు విధించడం ఆయన పాలనలో సర్వసాధారణంగా మారాయి. అమెరికా దళాల చేతిలో మదురో చిక్కడంతో వెనిజులాలో ఒక చీకటి అధ్యాయం ముగిసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం, ప్రజల ఆకలి తీర్చడం ఇప్పుడు రాబోయే నాయకత్వానికి ఉన్న అతిపెద్ద సవాలు.

## పండగ వేళ అందనంత స్థాయికి నాటుకోడి ధరలు.. కేజీ ఎంతో తెలిస్తే షాక్.. రూ.వేలు ఖర్చు పెట్టాల్సిందే



చికెన్ ధరలు తగ్గనంటున్నాయి. ఇప్పటికే బాయిలర్ చికెన్ ధరలు అమాంతం పెరిగాయి. కేజీ చికెన్ ధర రూ.320 వరకు పెరిగాయి. వీటికి పోటీగా నాటుకోళ్ల ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. పండుగ వేళ ఏకంగా కేజీ నాటుకోడి రూ.2,500 వరకు పెరిగింది. సంక్రాంతి పండుగ వస్తుండటంతో తెలుగు రాష్ట్రాల్లో నాటుగోళ్లకు ఫుల్ డిమాండ్ పెరిగింది. పండుగ సందర్భంగా ప్రజలు మాంసం ఎక్కువ తింటూ ఉంటారు. బాయిలర్ చికెన్ కంటే నాటుకోడి చికెన్ తినేందుకు ఆసక్తి చూపిస్తారు. అలాగే పండుగ సందర్భంగా కనుమ రోజు గ్రామ దేవతలకు నాటుకోళ్లను మొక్కులుగా చెల్లిస్తారు. అలాగే ఇంటికొచ్చే అతిథులకు నాటుకోళ్లతో రకరకాల వంటకలు వడ్డిస్తారు. దీంతో ప్రతీసారి సంక్రాంతి పండుగ సమయంలో నాటుకోళ్లకు బాగా డిమాండ్ ఉండటంతో వీటి ధరలు విపరీతంగా పెరుగుతూ ఉంటాయి. సాధారణ రోజుల్లో కేజీ రూ.వెయ్యి ఉండే నాటుకోడి ధర.. పండుగ సమయాల్లో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఉంటుంది. ఈ సారి చికెన్ రేట్లు పెరగడం, నాటుకోళ్లను పెంచేవారు గ్రామాల్లో తగ్గిపోవడంతో వీటి ధర మరింతగా పెరిగింది.

### కేజీ నాటుకోడి రూ.2 వేలు

ప్రస్తుతం సంక్రాంతి డిమాండ్ దృష్ట్యా కేజీ నాటుకోడి ధర రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు పలుకుతోంది. నాటుకోళ్లను పెంచేవాళ్లు తగ్గిపోవడంతో వీటి ఉత్పత్తి తగ్గిపోయింది. దీని వల్ల డిమాండ్ ఎక్కువగా ఉండటంతో నాటుకోళ్ల ధర భారీగా పలుకుతోంది. కేజీ మటన్ రూ.800 పలుకుతుండగా.. దానికి మించి నాటుకోళ్ల ధర ఉండటం విశేషం. పండక్కి నాటుకోడి మాంసం తినడం ఒక సంప్రదాయంగా భావిస్తారు. ఇక గ్రామాల్లోనే కాదు పట్టణాల్లో కూడా నాటుకోడి ధరలు పెరిగాయి. కేజీ రూ.వెయ్యి వరకు చేరుకుంది. గ్రామాల్లో నాటుకోళ్లు దొరక్కపోవడంతో ఎక్కడ దొరుకుతాయో అని తెలిసినవారిని ఆరా తీస్తున్నారు. పుంజు కంటే పెట్టలను కొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నారు.

### వైరస్ ప్రభావంతో ఎఫెక్ట్

ఇటీవల కోళ్లు వైరస్ బారిన పడి మరణిస్తున్నాయి. నాటుకోళ్లకు కూడా ఈ వైరస్‌లు సోకి మృత్యువాత పడుతున్నాయి. దీంతో పల్లెల్లో కోళ్లను పెంచేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. దీని వల్ల కూడా వాటి రేట్లు పెరుగుతున్నాయి. అటు పండుగ కారణంగా సరఫరా ఎక్కువగా ఉండటంతో బాయిలర్ చికెన్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేజీ స్కిన్‌లెస్ ధర రూ.320గా ఉంది. పండుగ సమయాల్లో రూ.350 వరకు కూడా చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## 5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు..! ఉద్యోగంతో పన్లేదిక.. దెబ్బకు తలరాతే మారుతుంది..



స్టాక్ మార్కెట్‌లో ఎక్కువగా నష్టాలే వస్తాయి. అస్సలు దాని జోలికి వెళ్లకపోవడమే మంచిదని అంటుంటారు. అయితే 90 శాతం మంది నష్టపోవడానికి ట్రేడింగ్ వర్సెస్ ఇన్వెస్టింగ్‌పై అవగాహన లేకపోవడం, మల్టీబ్యాగర్ స్టాక్స్‌ను గుర్తించడం, స్టాప్ లాస్ మరవడం లాంటివి ప్రధాన కారణాలు.. స్టాక్ మార్కెట్ అంటేనే చాలామందికి డబ్బు పోతుందనే భయం ఉంటుంది. అయితే లక్ష రూపాయలతో స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి.. సరైన అవగాహనతో లక్షలు, కోట్లు సంపాదించవచ్చునని బిజినెస్ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది డబ్బు కోల్పోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మార్కెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి అన్నాడు. స్టాక్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపారాన్ని మనం అర్థం చేసుకోవాలని సూచించాడు. చాలామంది పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆలోచనతో వచ్చినా, తక్కువ సమయంలోనే రోజువారీ ట్రేడింగ్‌కు మారి భావోద్వేగాలకు లోనవుతారని వివరించాడు. స్టాక్ మార్కెట్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉంటాయని.. మీరు ఏ పొలిటికల్ లీడర్ లేదా పలువురు సెలబ్రిటీల పోర్ట్‌ఫోలియోలు చూసినా.. అలాగే ఏస్ ఇన్వెస్టర్లను గమనించినా.. వారంతా ఇప్పుడు ధనవంతులుగా మారారు. 20-30 సంవత్సరాల క్రితం కొన్న స్టాక్స్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ సంపదను సంపాదించారని చెప్పుకొచ్చాడు. ూణఖీజ బ్యాంక్, ఇన్ఫోసిస్, ూజూ, టైటాన్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాంటి స్టాక్స్ కూడా ఒకప్పుడు తక్కువ ధరలో ఉండి, కాలక్రమేణా భారీగా పెరిగాయని చెప్పాడు. స్టాక్ కొనే ముందు, ఆ కంపెనీ, అది పనిచేసే రంగం వృద్ధి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించాడు. బ్యాంకింగ్ రంగం వంటి పెద్ద సెక్టార్లలో వృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నాడు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలోని రూ. 2.75 లక్షల విలువైన స్టాక్స్‌ను(డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్ లాంటివి) అమ్మేయడంతో ఇప్పుడు రూ. 75 లక్షల విలువైన పోర్ట్‌ఫోలియోను కోల్పోయానని అతడు తెలిపాడు. మంచి స్టాక్స్‌ను కొన్నప్పుడు పానిక్ అవ్వకూడదనేది కచ్చితంగా నేర్చుకోవాల్సిన పాఠం అని చెప్పుకొచ్చాడు.

## హాస్పిటల్లో వెంటిలేటర్ వినియోగానికి కొత్త నిబంధనలు...



న్యూఢిల్లీ/జనవరి09 (ఆకాంక్ష) : ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స ఖర్చులపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది. వెంటిలేటర్ వినియోగం రోగి ప్రాణరక్షణ కోసమేనని స్పష్టం చేసింది. కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం ఇచ్చి వ్రాతపూర్వక అనుమతి తీసుకున్న తర్వాతే వెంటిలేటర్పై ఉంచాలని ఆదేశించింది. అనుమతి లేకుండా వాడితే ఆ ఖర్చు కుటుంబం చెల్లించనవసరం లేదని తెలిపింది. అవసరమైన వైద్య కారణాలు ఉన్నప్పుడే వినియోగం చేయాలని, దీర్ఘకాల చికిత్సకు ప్రత్యేక సమీక్ష కమిటీల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని మార్గదర్శకాలు సూచించాయి.

## ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది...

### యువతకు ఏసీపీ గజ్జి కృష్ణ సందేశం...



ఓదెల/జనవరి09 (ఆకాంక్ష) : ఓదెల మండలం పెద్దకొమిర గ్రామంలో సిరిసిల్ల బెటాలియన్ కానిస్టేబుల్ శివాజీ ముదిరాజ్ స్మారకార్థంగా నిర్వహించిన సెట్టిల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి హాజరయ్యారు.ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుంది. ఆత్మహత్య దారి కాదు. యువత ధైర్యంగా ముందుకు రావాలి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అధికారులు సమక్షంలో సమస్యలను పంచుకుంటే తప్పకుండా పరిష్కారం లభిస్తుంది” అని పేర్కొన్నారు.శివాజీ ముదిరాజ్ సేవలను స్మరించుకుని ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే, క్రీడలు యువతలో మానసిక బలం, ఆత్మస్థైర్యం, ఐక్యత పెంపొందిస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, పెద్దలు, యువకులు, క్రీడాకారులు, పోలీస్ అధికారులు సహా గణనీయుల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైన ఈ సందర్భం గ్రామంలో మానసిక శక్తి, సాంఘిక ఐక్యతను చాటి చూపింది.



## ఈ నెల 21న కోడెల పంపిణీ...

### చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి...

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...



వేములవాడ/జనవరి09 (ఆకాంక్ష) : ఈ నెల 21వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 300 కోడెలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో ఈ నెల 21 వ తేదీన (బుధవారం) ఉదయం 09.00 గంటలలోగా వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు ఆధార్,పట్టాదారు పాస్ పుస్తకంతో రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు.జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని, వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

## దేశ +ణూ వృద్ధి రేటు అంచనాపై SBI సంచలన రిపోర్ట్..! 2026లో ఎలా ఉంటుందో చెప్పేసింది..!

ప్రభుత్వం కొత్త బేస్ ఇయర్‌ను (2022-23) ఆమోదిస్తే,ౕ26లో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత 7.4 శాతం అంచనాలను మించవచ్చు. ూదీ× ప్రకారం, కొత్త బేస్ ఇయర్‌తో ఇది 7.5 శాతం పైన ఉండవచ్చు. సేవా రంగం ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం కొత్త +ణూ బేస్ సంవత్సరాన్ని ఆమోదించినప్పుడు, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత అధికారిక అంచనాల కంటే ఎక్కువగా ఉండవచ్చు. ప్రస్తుతం జాతీయ గణాంక కార్యాలయం అంచనా 26కి వాస్తవ +ణూ వృద్ధి 7.4 శాతంగా ఉంది. ఇదిౕ25లో 6.5 శాతంగా ఉంది. అంచనాలు స్థూల విలువ ఆధారిత వృద్ధిని 7.3 శాతంగా అంచనా వేస్తుండగా, నామమాత్రపు +ణూ వృద్ధిని 8 శాతంగా అంచనా వేస్తున్నాయి. బేస్ ఇయర్‌ను 2022-23కి మార్చిన తర్వాత వృద్ధి వేగం వేగవంతం కావచ్చని ూదీ× అంచనా వేసింది. 26లో +ణూ వృద్ధి 7.5 శాతానికి దగ్గరగా ఉండవచ్చని, కొత్త బేస్ ఇయర్ ప్రవేశపెట్టిన తర్వాత మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. మరిన్ని డేటా, మార్పులను కలిగి ఉన్న రెండవ ముందస్తు అంచనాను ఫిబ్రవరి 27, 2026న విడుదల చేయనున్నట్లు బ్యాంక్ పేర్కొంది. బేస్ ఇయర్‌లో మార్పు కారణంగా వచ్చిన మార్పులను ఈ అంచనాలు ప్రతిబింబిస్తాయని భావిస్తున్నారు. గత ధోరణులను ప్రస్తావిస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీూూ) +ణూ వృద్ధి అంచనాల మధ్య వ్యత్యాసం ఎల్లప్పుడూ 20-30 బేసిస్ పాయింట్ల ఇరుకైన పరిధిలో ఉందని నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రకారం.. చీూూ ప్రస్తుత వృద్ధి అంచనా 26కి 7.4 శాతం సహేతుకంగా కనిపిస్తుందని, చాలా అంచనాలకు అనుగుణంగా ఉందని పేర్కొంది. ఆదాయ స్థాయిలలో మెరుగుదలలను కూడా నివేదిక హైలైట్ చేసింది, తలసరి జాతీయ ఆదాయం 26లో సంవత్సరానికి రూ.16,025 పెరిగి రూ.247,487కి చేరుకుంటుందని అంచనా వేయబడింది, ఇది వృద్ధి అంచనా వేగాన్ని ప్రతిబింబిస్తుంది. రంగాల వారీగా అంచనాలు వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలలో మందగమనాన్ని సూచిస్తున్నాయి, గత సంవత్సరం 4.6 శాతంతో పోలిస్తేౕ26లో వృద్ధి 3.1 శాతంగా అంచనా వేయబడింది. సేవల రంగం మొత్తం వృద్ధిని నడిపిస్తుందని అంచనా వేయబడింది, 26లో వృద్ధి 9.1 శాతంగా అంచనా వేయబడింది, ఇది గత సంవత్సరం 7.2 శాతం కంటే గణనీయంగా ఎక్కువ.

## 75 శాతం సంపద సమాజానికే..! కొడుకు మరణంతో వేదాంత గ్రూప్ అధినేత సంచలన నిర్ణయం!

వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ అగర్వాల్ 49 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. స్కీయింగ్ ప్రమాదం తర్వాత కోలుకుంటుండగా గుండెపోటు రావడంతో ఆయన మరణించారు. అనిల్ అగర్వాల్ ఈ విషాద వార్తను పంచుకుంటూ, తన 75 శాతం సంపదను సమాజ సేవకు అంకితం చేస్తానని ప్రకటించారు. వేదాంత గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ కన్నుమూసిన విషయం తెలిసిందే. అనిల్ అగర్వాల్ స్వయంగా తన కొడుకు మరణ వార్తను పంచుకున్నారు. ఒక పోస్ట్‌లో నా ప్రియమైన కుమారుడు అగ్నివేష్ చాలా త్వరగా మమ్మల్ని విడిచిపెట్టాడు. అతనికి కేవలం 49 సంవత్సరాలే, ఆరోగ్యంగా, జీవితం, కలలతో నిండి ఉంది. యునైటెడ్ స్టేట్స్‌లో స్కీయింగ్ ప్రమాదం తర్వాత న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో కోలుకుంటూ ఉండగా గుండెపోటు రావడంతో అగ్నివేష్ మరణించినట్లు ఆయన తెలిపారు.

## 2026-27 బడ్జెట్‌కు డేట్ ఫిక్స్! ఈ సారి బడ్జెట్‌తో చరిత్ర సృష్టించనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

2026-27 కేంద్ర బడ్జెట్ తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పిస్తారు. జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయి. ఈ బడ్జెట్‌లో బీమా రంగం గురించి కీలక అంశాలు ఉండొచ్చు. 2026ఉ27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి డేట్ ఫిక్స్ అయింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. జనవరి 29న ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. జనవరి 28న సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి ప్రసంగానికి హాజరు కానున్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది రెండోసారి మాత్రమే. గతంలో ఫిబ్రవరి 28, 1999న అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా

# అర్హులందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేస్తాం..

## ఎమ్మెల్యే విజయరమణ రావు...




పెద్దపల్లి టౌన్/**ఆకాంక్ష జనవరి 09:** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. పెద్దపల్లి పట్టణంలోని 13, 14, 32, 33 వార్డుల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. గత పాలనలో అభివృద్ధికి దూరంగా ఉన్న పెద్దపల్లి పట్టణాన్ని ప్రస్తుతం సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కేంద్ర రూపురేఖలను మార్చేలా విస్తృత ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన బస్సు డిపో నిర్మాణం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, బైపాస్ రహదారి, ఆధునిక కోర్టు భవన నిర్మాణం వంటి కీలక ప్రాజెక్టులు చేపట్టామని వివరించారు. ఈ అభివృద్ధి పనుల వల్ల పట్టణానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### శాంతినికేతన్ పాఠశాలలో

# ఘనంగా సంక్రాంతి సంబరాలు...



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 09:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మి నగర్ కాలనీలో గల శాంతినికేతన్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. వివిధ హరిదాసు వేషధారణలతో చిన్నారులు అలరించారు. సంక్రాంతి పండుగ యొక్క సంప్రదాయాలు, విశిష్టతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ప్రత్యేక వేషధారణ కార్యక్రమాలను నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు చిదిరే నరేష్ తెలిపారు. ప్రతి చిన్నారి పండుగ ప్రాముఖ్యతను అవగాహన చేసుకునేలా కార్యక్రమాలు రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంప్రదాయ దుస్తులు, వేషధారణలతో పాఠశాల ప్రాంగణం పల్లె పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాను ప్రకాష్, ఉపేందర్, వీణ, వినోద్, శ్వేత, నౌషాద్, తంజీల్‌తో పాటు పాఠశాల విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు. పండుగ సంబరాలు విద్యార్థుల్లో ఆనందాన్ని, సంప్రదాయాల పట్ల మక్కువను పెంచాయని నిర్వాహకులు తెలిపారు.

## అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...



మెదక్/**ఆకాంక్ష జనవరి 09:** మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. మొత్తం 40 మంది విద్యార్థినీలు పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులతో కళాశాల ప్రాంగణాన్ని కళకళలాడించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దినాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంప్రదాయ కళలపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాపన్నపేట నాగరాజు ఏ పావని గౌడ్, ఉపసర్పంచ్ సద్దాం, స్కూల్ చైర్మన్ భవాని హాజరై విజేతలకు జ్ఞాపకాలు అందజేశారు. పోటీల్లో హారిక నిరీక్షణ ప్రథమ బహుమతి, నందిని ద్వితీయ బహుమతి, సోనీ చైతన్య తృతీయ బహుమతి సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమైక్య మండల అధ్యక్షులు బి.పర్వయ్య, మండల కార్యదర్శి కలీం, ఉపాధ్యక్షులు అరుణ్, జస్వంత్ గౌడ్, టి.వంశీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీలు విద్యార్థినీలలో సాంస్కృతిక విలువలను పెంపొందించాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి...

### పవర్ సెక్టార్ ఉద్యోగులకు పెన్షన్ స్కీం అమలు చేయాలి...

### జాతీయ అధ్యక్షుడు మధుసూదన్ జీ..

నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 09:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, రెండవ సారి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థగా పనిచేస్తున్న యూనియన్ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు మధుసూదన్ జీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మధుసూదన్ జీ మాట్లాడుతూ, పవర్ సెక్టార్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షగా కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. పవర్ సెక్టార్ ఉద్యోగులు రాష్ట్రాభివృద్ధికి కీలకంగా పనిచేస్తున్నారని, అయినప్పటికీ వారికి తగిన భద్రత, స్థిరత్వం లేకుండా పనిచేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలులో ఉన్న ఓల్డ్ పెన్షన్ స్కీంను పవర్ సెక్టార్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షన్ భద్రత ఉద్యోగుల భవిష్యత్తుకు అత్యంత అవసరమని, దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఈపీఎఫ్ నాయకుడు మల్లేశం మాట్లాడుతూ, ఈరోజు యూనియన్ సభ్యులందరూ ఒకటిగా చేరడానికి ప్రధాన ఉద్దేశం తమ సమస్యల పరిష్కారమేనని చెప్పారు. ప్రభుత్వం పవర్ సెక్టార్ ఉద్యోగులను విస్మరిస్తే కోర్టు ద్వారానైనా పోరాటం చేసి హక్కులు సాధించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు, యూనియన్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. పవర్ సెక్టార్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని నాయకులు ఈ సందర్భంగా ప్రకటించారు.

# రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ...



మంథనిరూరల్/**ఆకాంక్ష జనవరి 09:** మంథని పట్టణంలో న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. టౌన్ ఆధ్వర్యంలో రామగిరి, ముత్తారం, మంథని పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ఐలు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అంబేద్కర్ చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో న్యాయవాదులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలి, హెల్మెట్ వినియోగం తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వంటి అంశాలపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్ వద్ద రహదారి భద్రత ప్రతిజ్ఞను కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో మంథని గౌరవనీయ అదనపు జేఎఫ్‌సీఎం మేడం సుధారాణి గారు పాల్గొని, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాల పాటింపు అత్యంత అవసరమని సూచించారు. కోర్టు సిబ్బంది సైతం కార్యక్రమంలో సక్రియంగా పాల్గొని ర్యాలీకి మద్దతు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై స్పష్టమైన సందేశం వెళ్లిందని నిర్వాహకులు తెలిపారు.

# నెల 10,11న జరిగే జీపు జాతను జయప్రదం చేయాలి....

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ పిలుపు...




నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 09:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించనున్న జీపు జాతను జిల్లా ప్రజలు జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. నరసింహ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తూ అనేక చట్టాలను తీసుకువచ్చిందని వారు విమర్శించారు. సుమారు 11 లక్షల కోట్ల రూపాయల రాయితీలను కార్పోరేట్లకు కట్టబెట్టడమే కాకుండా, అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చి కార్మికుల హక్కులను హరించిందన్నారు. విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, అనురంగాల్లో ప్రైవేటు కంపెనీలకు తలుపులు తెరవడం ద్వారా ప్రజా రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచి, దాని స్థానంలో శ్రీరామ్ పథకాన్ని అమల్లోకి తెచ్చిన ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసి గ్రామీణ భూస్వాములకు అనుకూలంగా వ్యవహరించే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేద రైతులను చైతన్యపరచడానికే జిల్లాలో జీపు జాతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు వెల్దండ మండల కేంద్రంలో జీపు జాత ప్రారంభమై, కల్వకుర్తి మీదుగా ఒంగోలు, ఉప్పునుంతల, అచ్చంపేట, బలమూరు, తెలకపల్లి, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేరు, తాడూరు తదితర మండలాల్లో పర్యటించి ఈ నెల 12న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జీపు జాత ముగుస్తుందని వివరించారు. గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు, పేద రైతులు ఈ జీపు జాతను ఆదరించి జయప్రదం చేయాలని, అలాగే ఈ నెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన ప్రదర్శన, బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పొదిలి రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సుభాష్ పాల్గొన్నారు.

## మల్లాపూర్ సర్పంచ్ పట్నం సంధ్య బంగారు...

# గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి...



జడ్చర్ల/**ఆకాంక్ష జనవరి 09:** జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ పట్నం సంధ్య బంగారు స్పష్టం చేశారు. గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. మల్లాపూర్ గ్రామంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి పారిశుద్ధ్య పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్య బంగారు మాట్లాడుతూ ఎన్నికల ముందు గ్రామ ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని మాట ఇచ్చానని గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీ నిధులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉన్నప్పటికీ, అంతవరకు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో తన సొంత నిధులతోనే కొన్ని అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ముఖ్యంగా గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మరుగుకాలువల శుభ్రత, చెత్తాచెదారం తొలగింపు వంటి పనులు ప్రారంభించామని వెల్లడించారు. పరిశుభ్రమైన వాతావరణమే ప్రజల ఆరోగ్యానికి పునాది అని పేర్కొంటూ, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని సంధ్య బంగారు సూచించారు. వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ జంగారెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే 3వ వార్డు సభ్యులు ప్రభావతి శేఖర్, 5వ వార్డు సభ్యులు రామచంద్ర రెడ్డి, 6వ వార్డు సభ్యులు రవీందర్, దశరథ చారి, పర్వతాలు యాదవ్, బాలరాజ్ గౌడ్, శేఖర్, భీమాజీతో పాటు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### మున్నూరు కాపు సర్పంచ్

## మున్నూరు ప్రభాకర్‌కు ఘన సన్మానం....



నిజామాబాద్/**ఆకాంక్ష జనవరి 09:** నిజామాబాద్ జిల్లా పాల్దా గ్రామానికి చెందిన మున్నూరు కాపు జాతి యువ నాయకుడు, ఏకగ్రీవంగా ఎన్నికైన ఏకైక మున్నూరు కాపు సర్పంచ్ మున్నూరు ప్రభాకర్‌ను మున్నూరు కాపు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాల్దా గ్రామంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బినోల మాజీ సోసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, నాళేశ్వర్ లిఫ్ట్ ఇరిగేషన్ సెక్రటరీ పుప్పాల శ్రీకాంత్‌తో పాటు సంజీవ్, శ్రీకాంత్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నికై పాల్దా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న మున్నూరు ప్రభాకర్ సేవలను ఈ సందర్భంగా నేతలు ప్రశంసించారు. మున్నూరు కాపు జాతి గౌరవాన్ని పెంచే విధంగా ప్రజాసేవలో ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాల అమలులో సర్పంచ్‌గా ప్రభాకర్ మరింత బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షంచారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సభ్యులు సంఘ ఐక్యతను చాటుతూ, భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## షేక్ ఫాతిమా వర్ధంతి ఘనంగా నిర్వహణ...



జడ్చర్ల /**ఆకాంక్ష జనవరి 09:** జడ్చర్ల మిడ్జిల్ మండల కేంద్రంలో అంబేద్కర్ స్టాచ్ వద్ద షేక్ ఫాతిమా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి చెందిన ప్రతిష్ఠాత్మక నాయకులు, స్థానిక ప్రజలు, రాజకీయ, సామాజిక వర్గాల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. జడ్చర్ల మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి గారు పూలమాలలు వేసి షేక్ ఫాతిమా స్మారకానికి నివాళి అర్పించారు. మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్, మైనార్టీ నాయకుడు ఎండి జహీర్, మాజీ ఎంపిటీసీలు, గ్రామ పెద్దలు, అంబేద్కర్ సంఘం నాయకులు, అఖిలపక్ష నాయకులు, యువత నేతలు మరియు సోషల్ మీడియా మిత్రులు సహా అనేక మంది ప్రజలు పాల్గొన్నారు.

### నిస్వార్థ యువతా ప్రజాసేవకుడు

## కొప్పుల మధు ప్రజలకు ఆదర్శం...



జడ్చర్ల/**ఆకాంక్ష జనవరి 09:** మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామ పౌరుడు, నిస్వార్థ సామాజిక సేవకుడు కొప్పుల మధు యువతరానికి స్ఫూర్తి. స్వార్థ రాజకీయాలు, డబ్బు రాజకీయాలు దూసుకువస్తున్న సందర్భంలో, సామాజిక సేవ, ప్రజాసమస్యల పరిష్కారానికి తనను అంకితం చేసిన ఆయన ప్రజా మైదానంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. చిన్నతనంలోనే ప్రజాసేవకు తానే ప్రారంభించిన కొప్పుల మధు, దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సాకారం చూపించారు. సాధారణ నాయకులలా అబద్ధం, బహుమతులు, ప్రచార వ్యూహాలతో కాకుండా, నిజమైన సేవారతిలో ఆయన ప్రేరణ. సామాజిక వేదికల్లో ప్రజల వద్దకు వెళ్లి, వారి సమస్యలను శ్రద్ధగా వినడం కొప్పుల మధుకు ప్రాధాన్యం. ప్రజా సమస్యల పరిష్కారంలో తన పోరాట శైలితో, మల్లాపూర్ గ్రామం నుంచి మిడ్జిల్ మండల వ్యాప్తంగా ఆయన గుర్తింపు పొందారు. నిస్వార్థపూరిత విధానం, తనకంటూ సొంత మోటారు సైకిల్ లేకపోయినా, తండ్రి ఖా100 లో ప్రజా సమస్యల కోసం సాగే విధానం ఆయన వ్యక్తిత్వానికి ప్రత్యేకత ఇస్తుంది. మిడ్జిల్ మండల ఎమ్మెల్యార్ ఆఫీస్ వద్ద ప్రత్యక్షంగా ఆయన వ్యక్తం చేసిన జనసేవా ధోరణి, యువతకు ఆదర్శం. కొప్పుల మధు తెలంగాణ సినిమా డైరెక్టర్ అసోసియేషన్ సభ్యుడు, తెలంగాణ ఉద్యమకారుడు, ఉత్తమ యువరైతు మరియు యువత స్ఫూర్తి రత్న అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన వ్యక్తి. సామాజిక సేవ, యువతకు ఆదర్శప్రాయ నాయకత్వం కల్పించడం ద్వారా, కొప్పుల మధు రేపటి ప్రజాస్వామ్యానికి, రాజకీయ మరియు సామాజిక రంగాల్లో యువత ముందడుగు వేయడానికి పునాదిగా నిలుస్తారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీ....

### యూరియా కొరత లేదని అధికారుల హామీ...



వేములవాడ/**ఆకాంక్ష జనవరి 09:** వేములవాడ పట్టణంలో ఎరువుల సరఫరా పరిస్థితులను సమీక్షంచేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మికంగా ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ మాట్లాడుతూ, మండలంలోని ఎరువుల నిల్వలు తగినంతగా ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళనకు లోనవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం మండలంలో సుమారు 60 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఈ ఎరువులను రైతుల అవసరాల మేరకు మాత్రమే విక్రయించాలని అధికారులు డీలర్లకు సూచించారు. భవిష్యత్తులో కూడా ఎరువుల సరఫరా నిరంతరం కొనసాగుతుందని, రైతులు నానో యూరియాను సక్రమంగా ఉపయోగించు కోవడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చని సాయికిరణ్ గుర్తుచేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సతీష్ పాల్గొన్నారు. అధికారులు, రైతులు ఎరువుల కొరతపై భయపడకుండా తమ వ్యవసాయ కార్యకలాపాలను సజావుగా కొనసాగించగలరని హామీ ఇచ్చారు.

### అక్రమ మట్టి రవాణాపై పోలీసుల

# ఉక్కుపాదం..టిప్పర్ స్వాధీనం..

చందుర్తి/**ఆకాంక్ష జనవరి 09:** చందుర్తి మండల పరిధిలోని జోగాపూర్ గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. చందుర్తి ఎస్సై జే. రమేష్ తెలిపిన కథనం ప్రకారం.. బ్లూకోల్ట్స్ సిబ్బంది తమ విధుల్లో భాగంగా గ్రామంలో పర్యవేక్షస్తుండగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టీఎస్ 29 ఖ 9839 టిప్పర్‌ను గుర్తించారు. డ్రైవర్ వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కేసును తదుపరి విచారణ కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.

### అక్రమ మట్టి రవాణాపై పోలీసుల

# ఉక్కుపాదం..టిప్పర్ స్వాధీనం..

చందుర్తి/**ఆకాంక్ష జనవరి 09:** చందుర్తి మండల పరిధిలోని జోగాపూర్ గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. చందుర్తి ఎస్సై జే. రమేష్ తెలిపిన కథనం ప్రకారం.. బ్లూకోల్ట్స్ సిబ్బంది తమ విధుల్లో భాగంగా గ్రామంలో పర్యవేక్షస్తుండగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టీఎస్ 29 ఖ 9839 టిప్పర్‌ను గుర్తించారు. డ్రైవర్ వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కేసును తదుపరి విచారణ కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.

## భీమన్న ఆలయంలో హుండీ ఆదాయం 1.08 కోట్లు...

వేములవాడ/**ఆకాంక్ష జనవరి 09:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఆలయ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, గత 15 రోజుల కాలంలో భక్తుల నుండి రూ.1,08,10,394/- (ఒక కోటి ఎనిమిది లక్షల పది వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయలు) నగదు సమర్పణలు లభించాయని వెల్లడించారు. అదే విధంగా, మిశ్రమ బంగారం 32 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 100 గ్రాములు కూడా హుండీలో చేరాయని అధికారులు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి, ఆలయ ఇన్‌చార్జ్ ఏఆర్ ఇన్‌స్పెక్టర్ సురేష్ మరియు ఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అలాగే రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొని భక్తుల సహకారం కోసం కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అధికారులు హుండీ ఆదాయాన్ని సమర్థవంతంగా నిర్వహించి, భక్తుల విరాళాలను భద్రపరిచేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ

# పథకానికి మళ్లీ శ్రీకారం...


### వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునః ప్రారంబించిన మంత్రి ఉత్తమ్...



అశ్వరావుపేట/**ఆకాంక్ష జనవరి 09:** ప్రకృతి వ్యవసాయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి మళ్లీ శ్రీకారం చుట్టిందని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా పథకం ప్రభుత్వం అమలు చేయనుందని అన్నారు. భద్రాద్రి అశ్వరావుపేటలో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పునః ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 14 ఏళ్ల క్రితం వ్యవసాయ యాంత్రీకరణ నిలిచిపోయిందని,అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ పరికరాల ప్రదర్శన జరిగిందని తెలియజేశారు. భద్రాద్రి జిల్లాలో 50 శాతం రాయితీలపై వ్యవసాయ పరికరాలు పంపిణీ జరిగిందని, పంటలకు రసాయనాల వాడకంతో ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి పంట పండుతోందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కంటే అధిక పంట దిగుబడులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సారి రికార్డు స్థాయిలో 148 లక్షల టన్నుల వరి పంట పండిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ స్థాయిలో పంట రాలేదని అన్నారు. దేశంలో తొలిసారి 70 లక్షల టన్నుల పంట సేకరణ జరిగిందని, పంట సేకరణకు సంబంధించి రైతులకు 48 గంటల్లో నగదు చెల్లిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## అశోక్ నగర్‌లో నిరుద్యోగులను

# కలిసే దమ్ముందా ?హరీష్ రావు



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 09:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అశోక్ నగర్‌కు సినిమా థియేటర్ ఓపెనింగ్‌కు వెళ్తున్నారని, ఇప్పుడు అదే అశోక్ నగర్‌లో నిరుద్యోగులను కలిసే దమ్ముందా అని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు ప్రశ్నించారు. అదే అశోక్ నగర్‌లో ఎన్నికల సమయంలో రేవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు జాబ్ నోటిఫికేషన్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఆ థియేటర్ పక్కనే సెంట్రల్ లైబ్రరీ ఉంటుందని, ఇప్పుడు ఒక్కసారి అక్కడికి వెళ్లిరా? అని రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మొన్న శ్రీధర్ బాబు అసెంబ్లీలో అందరికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేమని చేతులెత్తేశారని, భట్టి విక్రమార్క ఏమో జాబ్ క్యాలెండర్ పెట్టి జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని చురకలంటించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అశోక్ నగర్‌కు వెళ్తుంటే వేల మంది పోలీసులను భద్రతగా పెట్టుకున్నారని మండిపడ్డారు. నిన్న మొన్న నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరసనలు చేస్తే పోలీసులతో బూతులు తిట్టించడంతో కొట్టించారని దుయ్యబట్టారు.

## పట్టాదారు పాసు పుస్తకాన్నిఎవరూ

# ట్యాంపరింగ్ చేసినా కఠిన చర్యలు చంద్రబాబు



అమరావతి/**ఆకాంక్ష జనవరి 09:** పట్టాదారు పాసు పుస్తకాన్నిఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని ఎవరైనా ట్యాంపరింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్ లింగ్ యాక్ట్ ను రద్దు చేశామని చంద్రబాబు నాయుడు తెలిపారు.. తూర్పుగోదావరి జిల్లా రాయవరంను సిఎం పర్యటించారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారంపై క్షత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉంది వివాదాలను సృష్టించడానికి కాదు.. పరిష్కరించడానికి అని తెలియజేశారు. సర్వే రాళ్లపై మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోట్లు ఖర్చు పెట్టారని, వైసిపి హయాంలో రీ సర్వే పేరుతో గందరగోళం చేశారని విమర్శించారు. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫోటో పెట్టుకున్నారని, పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు అన్నారు. మార్చికల్లా పోలవరం ఫేజ్-1 పనులు పూర్తి చేస్తామని, జగన్ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తమకు కావాల్సింది గొడవలు కాదు.. రాష్ట్ర ప్రయోజనాలని, పట్టిసీమ వస్తే గోదావరి జిల్లాలు ఎడారి అవుతాయని జగన్ అన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు తప్పు చేసినా తాట తీస్తామని, వైసిపి హయాంలో గంజాయి విచ్చలవిడిగా దొరికేదని అన్నారు. ఎపిని జగన్ నాశనం చేశారని ధ్వజమెత్తారు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. టిటిడి పవిత్రతను కాపాడే బాధ్యత తనదని.. టిటిడి మద్యం బాటిళ్ల వ్యవహారంలోనూ వైసిపి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా లావణ్య...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 09:** ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గా సికింద్రాబాద్ జిల్లా, యూనివర్సిటీ పీజీ కాలేజీ విద్యార్థి లావణ్య ఎన్నికయ్యారు. ఈనెల 3,4,5 తేదీల లో శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షులు డా రావల కృష్ణ సార్ నూతన కార్యవ ర్గంను ప్రకటించగా సికింద్రాబాద్ నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా లావణ్య,శ్రీరామ్, గౌతమ్ రెడ్డి దక్కింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గం లో అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో, విద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు యువజన నాయకులు పలువురు అభినందనలు తెలిపారు...

## కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కు


# ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సాదర ఆహ్వానం...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 09:** ఉప్పల్ లో ఉన్న సి డి ఎఫ్ డి బిల్డింగ్ ప్రాంగణంలో బయోటెక్నాలజీ మరియు లైఫ్ సైన్సెస్ పై జరుగుతున్న జాతీయ సెమినార్ లో పాల్గొనటానికి విచ్చేసిన కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక రంగాల మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ను ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సాదరంగా ఆహ్వానించి అభినందించారు. చిత్రంలో సిడిఎఫ్ డి డైరెక్టర్ ఉల్లాస్ కొల్తాస్ శ్రీరామన్ , మరియు ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ జి ఆర్ ఐ డైరెక్టర్ ప్రకాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా నీరందించక, అక్రమంగా డబ్బు వసూల్...

### రాష్ట్ర జలమండలి ఐఏఎస్ అధికారీ అశోక్ రెడ్డి కి వినతి పత్రం...




హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 09:** భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు శుక్రవారం రోజున ఖైరతాబాద్ లో గల రాష్ట్ర జలమండలి ఐఏఎస్ అధికారీ అశోక్ రెడ్డినీ మర్యాద పూర్వకముగా కలువడం జరిగిన దరిమిలా జలమండలి డివిజన్ 18 అధికారుల వ్యవహార శైలిని, వారు ప్రజలకు నీటి బిల్లుల రూపేణా తలపెట్టిన మహా అన్యాయాన్ని పునరాలించించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియ పరుస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగినది.2019 వరకు మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ లు గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడు గ్రామం పేరున ఏక మొత్తముగా నీటి వినియోగ రుసుము కట్టేవారు. మున్సిపాలిటీగా పరిణితి చెందిన తత్ పర్యంతం జనాభా భారీగా పెరిగినను నీటి సరఫరా మాత్రం పెరగలేదు, పై పెచ్చు నీటి సరఫరా అయినను కాకున్నను గడచిన ఐదు సంవత్సరములుగా నీటి బిల్లు ఇవ్వకుండా, వసూలు చేయకుండా పని చేయని వారిని శిక్షంచకుండా అమాయక ప్రజలను ఇబ్బంది పెడుతూ బిల్లులు కట్టమని వత్తిడి చేయడం పద్ధతి కాదని పేర్కొన్నారు.మున్సిపాలిటీ పెనాల్టీ తీసుకొనీ అక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇచ్చినను నీటి సరఫరాకు మూడు రెట్లు పెనాలిటీ వేయడం అనాగరిక చర్యగా, చట్ట రీత్యా ఇట్టి చర్య ఎంత వరకు సబబని, కాంప్లెక్ లను వదిలి పెట్టీ సాధారణ వినియోగదారుల వద్ద అభివృద్ధి అని, వాల్యుల పేర అధిక రుసుము వసూలు చేయడం పరిపాటి కాగా వాటర్ మీటర్ లు చెడిపోతే అసలు పట్టించుకొనే నాధుడే కరువైనారని స్థానికులు వాపోతున్నారు.ఇకపోతే కన్స్యూమర్ అకౌంట్ నంబర్ లేదనే నేపముతో ఇబ్బడి ముబ్బడిగా రుసుమును వసూలు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అంతే కాకుండ చట్టంతో పనిలేకుండా కనెక్షన్ ల పేరుతో పద్ధతి లేకుండా తమ ఇష్టానుసారం పైప్ లైన్ కనెక్షన్ ఇస్తూన్న వసూలు రాజాలపై విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటు బుల్డోజర్ వ్యవహార శైలితో ప్రజలపై బారం మోపుతూన్న వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమాలన్నీ సక్రమం చేయాలని కోరుతూ, లేని ఎడల ప్రజల మద్దతుతో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్ట గలమని జలమండలి అధికారులను హెచ్చరించడ మైనది. ఇట్టి సందర్భముగా స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, నవీన్ కుమార్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, భానుచందర్, సుమనళిని, బిందు, రఫీక్, ఆశ్ఫాక్ అలీ తది తరులు పాల్గొన్నారు.

# మనూ యూనివర్సిటీ భూములను కొల్లగొట్టేందుకు రేవంత్ సర్కార్ కుట్రలు...

### యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు మనూ విద్యార్థులు హెచ్చరిక....



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 09:** యూనివర్సిటీ భూములను కొల్లగొట్టేందుకు రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తోందని మనూ విద్యార్థులు ఆరోపించారు. భూముల అమ్మకాలపై పోరాటం చేస్తుంటే వేధిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యూనివర్సిటీల్లో రియల్ ఎస్టేట్ దందా చేస్తే సహించమని వార్నింగ్ ఇచ్చారు. రాజ్యాంగం పట్టుకుని తిరిగేవాళ్లు విద్యార్థులకు అన్యాయంపై స్పందించరా అని ప్రశ్నించారు.హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో కేటీఆర్‌తో సమావేశం అనంతరం మనూ విద్యార్థులు మీడియాతో మాట్లాడారు. రేవంత్ సర్కార్ కుట్రలపై ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఎంపీలందరూ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. మనూ భూములపై అధికారులు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలన్నారు. లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అన్ని యూనివర్సిటీల విద్యార్థులతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. మనూ వర్సిటీలో జరుగుతున్న కుట్రలపై కేంద్రం స్పందించాలని డిమాండ్ చేశారు.రేవంత్ కుట్రలతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని మనూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వసతులు కల్పించకుండా భూములు అమ్ముతామంటే ఎలా అని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మనూ విద్యార్థులు విమర్శించారు. భవిష్యత్ తరాలకు విద్య లేకుండా చేసేందుకు రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ సర్కార్ దురుద్దేశ్యంతో విద్యార్థులకు మోసం చేస్తుందని అన్నారు. మనూలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

# రాత్రి పూట ఈ సమయంలోనే హార్ట్ ఎటాక్ ఎక్కువగా వస్తుంది.. ఎందుకంటే..?



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 09:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో గుండె జబ్బులు కూడా ఒకటి. ప్రపంచంలో అధిక శాతం దేశాల్లో గుండె జబ్బుల కారణంగా చాలా మంది ప్రతి ఏటా మృతి చెందుతున్నారు. గుండె జబ్బులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉండడం, పొగ తాగడం, మద్యం సేవించడం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, ఆలస్యంగా నిద్రించడం వంటి అనేక కారణాల వల్ల గుండె జబ్బులు వస్తున్నాయి. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే గుండె జబ్బులు అధికంగా వచ్చేవి. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ జబ్బుల బారిన పడుతున్నారు. అయితే గుండె జబ్బులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్యులు చెబుతున్నారు.

**ఈ సమయంలోనే హార్ట్ ఎటాక్‌లు..**

ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం వరకు గుండె జబ్బులు ఒత్తిడి, ఆందోళన లేదా పొగ తాగడం, మద్యం సేవించడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్లే వస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇక గుండె జబ్బుల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో అధికంగా వస్తుంది మాత్రం హార్ట్ ఎటాక్ అని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే హార్ట్ ఎటాక్‌లు ఎక్కువగా రాత్రి పూట సంభవిస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. రాత్రి 2 నుంచి తెల్లవారుజామున 6 గంటల లోపు హార్ట్ ఎటాక్‌లు ఎక్కువగా వస్తున్నాయని అంటున్నారు. అయితే ఎక్కువ శాతం మందికి ఈ సమయంలోనే ఎందుకు ఇలా జరుగుతుంది..? అనే విషయాన్ని కూడా పరిశోధకులు అధ్యయనం చేసి మరీ చెబుతున్నారు. సాధారణంగా రాత్రి 2 గంటలు దాటిన తరువాత కొందరికి నిద్రలో ఆక్సిజన్ సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. అలాగే రక్త సరఫరా కూడా సరిగ్గా జరగదు. దీంతో గుండెపై భారం పడుతుంది. ఫలితంగా హార్ట్ ఎటాక్ సంభవిస్తుంది. ఎక్కువ శాతం హార్ట్ ఎటాక్‌లు వచ్చేందుకు ఇదే కారణమని పరిశోధకులు చెబుతున్నారు.

**రాత్రి పూట ఈ లక్షణాలు కనిపిస్తే..**

అయితే హార్ట్ ఎటాక్ ముప్పును ముందుగానే పసిగట్టవచ్చని వైద్యులు చెబుతున్నారు. రాత్రి పూట ఎవరికైనా అనుకోకుండా ఎలాంటి జలుబు లేకపోయినా దగ్గు వస్తుందంటే అప్రమత్తం అవ్వాల్సి ఉంటుంది. అలాగే ఛాతిలో అసౌకర్యంగా ఉంటుంది. కొందరికి ఛాతిపై బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. దీన్ని రాబోయే హార్ట్ ఎటాక్ కు సూచనగా భావించాలి. అలాగే రాత్రి పూట నిద్రించినప్పుడు శ్వాస తీసుకోవడం కష్టంగా అనిపించినా, ఒళ్లంతా విపరీతంగా చెమటలు పడుతున్నా, తల తిరగడం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపించినా అప్రమత్తం అవ్వాల్సి ఉంటుంది. అలాగే హార్ట్ ఎటాక్ సంభవించడానికి ఒకటి లేదా రెండు రోజుల ముందు కొందరికి కంటి రెప్పలపై కురుపులు కూడా వస్తాయి. కొందరికి పాదాలు, చేతులు వాపులకు గురై కనిపిస్తాయి. వీటన్నింటినీ హార్ట్ ఎటాక్‌కు సూచనలుగా భావించాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

**జాగ్రత్తలు తప్పనిసరి..**


హార్ట్ ఎటాక్ వచ్చాక బాధపడడం కన్నా రాకుండా ముందుగానే కొన్ని జాగ్రత్తలను తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. రోజూ 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేస్తుండాలి. ఆహారంలో ఉప్పు వాడకాన్ని గణనీయంగా తగ్గించాలి. వారంలో కనీసం 5 రకాల పండ్లను తినాలి. పొగ తాగడం, మద్యం సేవించడం వంటి అలవాట్లను మానేయాలి. రాత్రి పూట త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించాలి. అతిగా ఆహారం తినకూడదు. కొవ్వు పదార్థాలు, నూనె ఆహారాలు, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం తగ్గించాలి. రోజూ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. తాజా కూరగాయలను తినాలి. ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. దీని వల్ల చాలా వరకు హార్ట్ ఎటాక్ ముప్పు తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఎక్కువ రోజుల పాటు ఆరోగ్యంగా జీవిస్తారు.

## బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ద్వారా

# టైఫాయిడ్ జ్వరం వస్తుంది...

### హై ఫీవర్, తలనొప్పి, కడుపు నొప్పి, అలసట...

### ఒకటి నుంచి మూడు వారాల్లోగా కనిపించనున్న లక్షణాలు...



న్యూఢిల్లీ/**ఆకాంక్ష జనవరి 09:** బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ద్వారా టైఫాయిడ్ జ్వరం వస్తుంది. కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల ఇలా జరుగుతున్నది. ఒకటి నుంచి మూడు వారాల్లోగా లక్షణాలు కనిపిస్తాయి. హై ఫీవర్, తలనొప్పి, కడుపు నొప్పి, అలసట వస్తుంది. యాంటీబయాటిక్స్, సపోర్టి కేర్ ద్వారా చికిత్స అందిస్తారు.లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ అండ్ క్రిస్టియన్ మెడికల్ కాలేజీ(వెల్లోర్) పరిశోధకులు టైఫాయిడ్ ఫీవర్‌పై నివేదిక రూపొందించారు. ఢిల్లీ, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో ఎక్కువ శాతం ఫ్లోరోక్వినోలోన్ రెసిస్టెంట్ కేసులను గుర్తించారు. ఈ రాష్ట్రాల్లో మరణాలు కూడా ఎక్కువే ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.2023 సంవత్సరంలో దేశంలో సుమారు 49 లక్షల టైఫాయిడ్ జ్వరం కేసులు నమోదు అయినట్లు ఓ నివేదికలో వెల్లడైంది. దీంట్లో 7850 మరణించినట్లు పేర్కొన్నారు. ఢిల్లీ, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో టైఫాయిడ్ జ్వరం కేసులు అధికంగా ఉన్నాయి. ఆ రాష్ట్రాల్లో సుమారు 30 శాతం కేసులు నమోదు అయినట్లు నివేదిక ద్వారా తెలిసింది. ద లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్‌ఈస్ట్ ఏషియాలో ఆ రిపోర్టును ప్రచురించారు.టైఫాయిడ్ జ్వరం సోకినవారిలో 7.3 లక్షల మంది ఆస్పత్రిలో చేరారని, దాంట్లో ఆరు లక్షల మందికి ఫ్లోరోక్వినోలోన్ రెసిస్టెన్స్ కలిగి ఉన్నట్లు నిర్ధారణ జరిగింది. యాంటీ బయాటిక్, యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ మందుగా దీన్ని వాడుతారు.

# జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు...!



న్యూఢిల్లీ/**ఆకాంక్ష జనవరి 09:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపె ట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. తొలిరోజు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న 2026-27 వార్షిక బడ్జెట్ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. అయితే ఈ సారి ఫిబ్రవరి 1 ఆదివారం రావడంతో బడ్జెట్ను ప్రవేశపెడతారా లేదా అనే సందేహాలు తలెత్తుతున్న క్రమంలో ఇప్పుడు సర్వత్రా చర్చ నడుస్తోంది. మరోపక్క ప్రభుత్వం ప్రవేశపెట్టే ఈ బడ్జెట్పై మధ్య తరగతి ప్రజలు, రైతులు, యువత? కోటి ఆశలు పెట్టుకు న్నారు. ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. 2017 నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది. అయితే, ఈ సారి ఫిబ్రవరి 1న ఆదివారం రావడం, ఆ రోజు సెలవు దినం కావడంతో బడ్జెట్ ప్రవేశ పెడతారా..? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టొచ్చన్న అభిప్రా యాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఈ అంశం ఆసక్తికరంగా మారింది. అయితే, దీనిపై కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుం టుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. అయితే, వారాంతాల్లోబడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తే కాదు. 2016లో తొలిసారి అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం బడ్జెట్ను ప్రవేశపెట్టారు. గతంలో ఆదివా రాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలూ ఉన్నాయి. కరోనా సమయంలో (2020), అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012, మే13న ఆదివారం సభజరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com